Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 294 విశాఖపట్నం, 11 సెప్టెంబరు 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలలో హోం మంత్రి పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తక్షణ రక్షణ, సహాయక చర్యల్లో బాధ్యతగా వ్యవహారించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఇటీవల కురిసిన భారీవర్షాల వలన జరిగిన నష్టాలపై, తీసుకున్న సహాయక చర్యలపై విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి, మన్యం జిల్లాల కలెక్టర్లు,ఎస్.పిలతో విశాఖపట్నం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం ఉదయం ఆమె సమీక్షించారు.

జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి జాయింట్ పోలీస్ కమిషనర్ డా. కె.ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్లో భాగస్వామ్యం అయ్యారు.

ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గత 15 రోజుల్లో రాష్ట్రంలో రెండు తుఫాన్లు వచ్చాయని, ఈ నెల 8,9 తేదీల్లో భారీ వర్షాలు కురిశాయని అన్నారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, విజయవాడలో తీసుకున్న సహాయక రక్షణ చర్యల మాదిరిగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందుకు జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో జిల్లా కలెక్టర్లు నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లాల్లోని జలాశయాల స్థితిగతులపై సమీక్షించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు రిజర్వాయర్ల గేట్ల పనితీరును పునఃసమీక్షించు కోవాలని, పనిచేయని, పాడైన గేట్లకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటికి అవసరమైన అంచనాల నివేదికలను సమర్పించాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రతి సారి సర్వే చేసుకోవాలని, ఇందుకు జిల్లా కలెక్టర్లు బాధ్యత వహించాలని తెలిపారు. అలాగే భారీ వర్షాల సమయంలో పొరుగు రాష్ట్రాల నుంచి ముందస్తు సమాచారాన్ని సేకరించడం ద్వారా జిల్లాల్లోని ముంపు, పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించేందుకు వీలుంటుందని అన్నారు. ఇందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని వివరించారు. ప్రతికూల పరిస్థితిల్లో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చేయడమే కాకుండా, రక్షణ సహాయక చర్యల్లో ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో పాటు మత్స్యకారుల బోట్లను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో 5గురు సభ్యులతో ఆపదమిత్ర బృందాలను సిద్ధం చేసి, వారికి ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన సహాయక చర్యలపై తగిన శిక్షణను ఇవ్వడం ద్వారా ఆయా గ్రామాల్లో ముందస్తు రక్షణ చర్యలకు మరింత అవకాశం కలుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసే కంట్రోల్ రూములు శాశ్వత టోల్ ఫ్రీ, ల్యాండ్ లైన్ నెంబర్లను ఏర్పాటుచేయాలని, తద్వారా ప్రజలకు ఆయా నెంబర్లపై అవగాహన ఉంటుందని ఆమె అభిలషించారు. పరివాహక, ముంపు ప్రాంతాలను ముందే గుర్తించి సహాయక చర్యలు చేపట్టడం ద్వారా ఎటువంటి ప్రాణ, ఆస్తి లేకుండా ఉంటుందని అన్నారు. సహాయక చర్యల్లో అలసత్వం వద్దని, జరిగిన నష్టాలను తెలుసుకున్నామని, పనులను త్వరలో పూర్తిచేయిస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో భారీ వర్షాలు కురిశాయని, ఈ నెల 7,8 తేదీల్లో కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో కొంత మేర నష్టం వాటిల్లినట్లు చెప్పారు. ఎక్కడికక్కడ సహాయక చర్యలు చేపట్టామని, జలాశయాల్లో గరిష్ట స్థాయికి నీరు లేనందున పరిస్థితి అదుపులో ఉన్నట్లు వివరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నెల 9న అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించామని, శిధిలావస్థలో ఉండి, వినియోగంలో లేని

(మిగతా 2లో)

## శ్రీ భరత్ అధ్యక్షతన - వీఎంఆర్డీఏ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర అభివృద్ధిలో కీలకమైన వీఎంఆర్డీఏ ప్రాజెక్టులపై మంగళవారం నాడు ఒక ముఖ్య సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ అధ్యక్షత వహించగా, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ గండి బాబ్జి, వీఎంఆర్డీఏ కమిషనర్ శ్రీ విశ్వనాథన్ తదితరులు హాజరయ్యారు.

సమావేశంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక చర్చ జరిగింది. వీఎంఆర్డీఏ పార్క్ సమీపంలో 7.80 కోట్ల అంచనా వ్యయంతో

(మిగతా 2లో)

## లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర: మంత్రి నారా లోకేశ్



అమరావతి: వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ వైకాపా విష ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా కుట్రలు బయటపడకుండా ఆ పార్టీ నేతలు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. లక్షలాది మంది జలసమాధి అయ్యేలా సైకో జగన్ పన్నిన కుట్ర బట్టబయలైందన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు.

"అధికారం అండతో సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపారు. 5 ఊళ్లను నామరూపాలు లేకుండా చేశారు. ఇదే ప్లాన్ ప్రకారం ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీకొని కూల్చేయాలని కుట్ర చేశారు. విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాల నామరూపాలు లేకుండా చేసి లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ పన్నిన కుట్ర బట్టబయలైంది. దీన్ని ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే.. అమలు చేసింది వైకాపా ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేశ్" అని లోకేశ్ పేర్కొన్నారు.



ప్రముఖ విద్యావేత్త, పాలడగుడు పార్వతీదేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఛైర్‌పర్సన్ పార్వతీదేవి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి తమ విద్యాసంస్థల తరపున వరద బాధితుల సహాయార్థం 3 లక్షల రూపాయల విరాళం అందించారు.

## కొత్తమ్మతల్లి పండుగలో ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం ఎంవిపి కాలనీ మూలపాలెం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కొత్తమ్మవారి ఆలయంలో ఎంపీ శ్రీభరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలా రావు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "కొత్తమ్మవారి గ్రామదేవత గ్రామం మరియు నగరాన్ని కాపాడాలని, విశాఖపట్నం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని" తెలిపారు.

పూజలకు ముందు, గ్రామస్తులు మరియు మహిళలు పెద్ద ఎత్తున నీళ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం, బీచ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ వార్షిక పండుగలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో మునిసిపల్ మంత్రి పరిశీలన



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** విజయవాడ పలు కాలనీలలో వరద నీటి అడ్డంకులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ పరిశీలించి వాటి తొలగింపు పక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆయా ప్రదేశాలను పర్యటిస్తూ మంగళవారం విజయవాడ నుండి తెలిపారు.

(మిగతా 2లో)

## వయోవృద్ధులకు విశ్రాంతి భవనం నిర్మించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో సుమారు 3 లక్షల మంది పైగా వయోవృద్ధులు ఉన్నారని దీనికి వినోదం, కాలక్షేపం మరియు విశ్రాంతి కొరకు ఒక విశాలమైన భవనం అవసరమని నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు డాక్టర్ వి.బాలమోహన్‌దాస్ డిమాండ్ చేశారు. విశాఖజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ కలయిక మంగళవారం ఉదయం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సుమారు 350 మందికి పైగా సీనియర్ సిటిజన్లు హాజరైన ఈ కార్యక్రమానికి ఆచార్య బాలమోహన్‌దాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 2007వ సంవత్సరంలో కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నగరంలోని వయోవృద్ధుల సంఘం విశ్రాంతి భవనం కొరకు అభ్యర్థించగా బీచ్‌రోడ్డులో దాదాపు 1600 గజాల స్థలాన్ని కేటాయించి అందులో అరున్నర కోట్ల వ్యయంతో సువిశాల ప్రాంగణాన్ని నిర్మించవలసిందిగా ఆయన వుడా అధికారులను ఆదేశించారని, దానికి అనుగుణంగా కూడా 1560 గజాల స్థలాన్ని బీచ్‌రోడ్డులో కేటాయించి అందులో భవన నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిపిందని, ఆనాటి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, బొత్స సత్యనారాయణ, కన్నా లక్ష్మీనారాయణలు ఆ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారని అనంతరం వుడా అధికారుల వైఖరి కారణంగా అక్కడ భవన నిర్మాణం జరగకపోగా ఆ ప్రాంతం చెత్తనిలయంగా మారిందని ఆయన వివరించారు. శంకుస్థాపన చేస్తున్న మంత్రుల ఫొటోలను కూడా ఆయన తీసుకువచ్చి సభికులకు చూపించారు. అనంతరం వుడా ఉన్నతాధికారులు ఎవరూ కూడా ఈ విషయంపై స్పందించలేదని సీనియర్ సిటిజన్ల సంఘాలు పదేపదే చేస్తున్న విజ్ఞప్తులకు విలువలేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కె.మంగపతి అధ్యక్షత వహిస్తూ నగరంలో వయోవృద్ధులకు సంబంధించి అనేక సంఘాలు ఉన్నాయని వీరంతా సంఘటితమై సీనియర్ సిటిజన్లకు ఎటువంటి కష్టం కలుగకుండా కృషి చేయాలని కోరారు. సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ పి.కె.జోష్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఎక్కువమంది సీనియర్ సిటిజన్లు స్పందించడం ఆనందకరమని, భవిష్యత్తులో మరిన్ని సంఘటిత కార్యక్రమాలు నిర్వహించాలనే ఉత్సాహం కలుగుతోందని అన్నారు. సీనియర్ సిటిజన్ల కోసం భవనాన్ని సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజాప్రతినిధులు, అధికారులు మానవతా దృక్పథంతో కేటాయించబడిన స్థలంలో భవనాన్ని నిర్మింపచేయాలని కోరారు. ఉదయం 8.30 గంటలకు అల్పాహారంతో ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం 4 వరకు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ప్రఖ్యాత మెజీషియన్ కలిగొట్ల రవిశంకర్ చేసిన మ్యాజిక్ ఆహూతులను ఆకట్టుకుంది. రైల్వే న్యూకాలనీలో గల ఆరిజన్ ప్రకృతి చికిత్సా కేంద్రం వైద్యులు డా. జ్యోత్స్న అనేక ఆరోగ్య చిట్కాలు చెప్పి సభికుల మన్ననలు పొందారు. వి డెంటల్ హాస్పిటల్ నిర్వాహకులు రమేష్ పలువురు సీనియర్ సిటిజన్లకు అభినందన పూర్వక బహుమతులు అందజేశారు. మరో మూడు నెలల్లో ఇటువంటిదే మరొక విస్తృతమైన మీట్-గ్రీట్-ట్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పలువురు సభికులు నిర్వాహకులను కోరారు.






## (మొదటి పేజీ తరువాయిలు)

**శ్రీ భరత్ అధ్యక్షతన - వీఎంఆర్‌డీఏ సమావేశం**

నిర్మించనున్న ఓషన్ డెక్ ప్రాజెక్టుపై సమగ్ర సమీక్ష జరిగింది. వైశాఖి జల ఉద్యానవనాన్ని ?40 కోట్లతో పునరుద్ధరించే ప్రణాళికపై చర్చ జరిగింది. ఈ ప్రాజెక్టులో వినోద కేంద్రాలు, ఫుడ్ జోన్, డ్రైవ్-ఇన్ పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించనున్నారు. కైలాసగిరిలో నేచర్ కాటేజీలు, రివాల్వింగ్ రెస్టారెంట్, బీచ్ వ్యూ కేఫే వంటి ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టులు పర్యాటకులను ఆకర్షించేలా రూపొందించాలి అని ఎంపీ శ్రీభరత్ అన్నారు..

**ఇంటర్నేషనల్ అమ్యూజ్‌మెంట్ పార్క్, అర్బన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోన్**

జగదాంబ జంక్షన్‌లో మల్టీ లెవల్ పార్కింగ్, ఐటీ సిటీ ప్రాజెక్ట్ లాంటి ప్రాజెక్టుల పై ఎంపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్టులన్నీ నగర అభివృద్ధి, మౌళిక సదుపాయాల మెరుగుదలలో కీలక పాత్ర పోషించనున్నాయి. వీటిని సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయడం మన ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. అలాగే పారదర్శకత, వేగవంతమైన అమలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల పురోగతిని నెలవారీ సమీక్షించాలని నిర్ణయించారు. నగర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలి అని శ్రీభరత్ అన్నారు..

**వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలలో హోం మంత్రి పర్యటన**

పాఠశాలల వివరాలు సేకరించి, వాటిని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోనున్నట్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హోం శాఖ మంత్రికి కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు డి.హుస్సేన్ సాహెబ్, పి.భాస్కరరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, జీవిఎంసి, పౌర సరఫరాలు,వైద్య ఆరోగ్యం, మత్స్య, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, ఏపీఈపి డిసిఎల్, ఆర్అండ్ బి, ఆర్.డబ్ల్యు.ఎస్,జిల్లా అగ్ని మాపక అధికారి, ఉప రవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ముంపు ప్రాంతాల్లో మునిసిపల్ మంత్రి పరిశీలన**

విజయవాడ 64వ వార్డు కండ్రిక, ఎన్.ఎస్.సి బోస్ నగర్, ప్రజాశక్తి నగర్, మధురానగర్ తదితర ప్రాంతాలలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆధ్వర్యం లో జీవీఎంసీ కమిషనర్, జీవీఎంసీ అధికారులు వరద నీటికి కాలువలలో అడ్డంకులు ఉన్న ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు కాలనీలో వరద నీరు తొలగించేందుకు జెసిబి, ప్రొక్లెన్లను ఉపయోగించి వరద నీరు,మురుగు తొలగించేందుకు చర్యలు చేపట్టా మని, వరద తగ్గిన ప్రాంతాలలో వ్యర్థాలతో తొలగింపు కార్యక్రమాలను చేపట్టామని కమిషనర్ తెలిపారు.

# నీటి వనరుల పునరజ్జీవనం పై అవగాహన




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక జోనల్ కార్యాలయం లో నీటి వనరుల పునర్జజీవనం పై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది.వీఎంఆర్ డి ఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాధన్ ఆదేశముల ప్రకారం జోనల్ కమీషనరు కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంవిడి ఫణిరామ్ చెరువులు, వాగులు వంటి వాటి మీద ఆక్రమణ కట్టడాలు కట్టడం వలన ఎప్పుడైన బారీ వర్షాలు మరియు వరదలు తదితరములు వంటివి వచ్చినప్పుడు నీరు ఎటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడి జనాలు నివసించే ఇళ్ళల్లోకి నీరు ప్రవేశించి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరుగుతున్న నేపధ్యం లో అటువంటివి జరగకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు సూచనలను నగర ప్రజలకు కల్పించారు. కార్యక్రమములో జీవీఎంసీ ప్రాజెక్ట్ అధికారిణి డి.లక్ష్మి, ఏపిడి వై. సంతోష్ కుమార్ భీమిలి జోన్ కార్పోరేటర్లు కార్పొరేటర్లు , సి.ఓ.లు, ఆర్పీలు స్వయం సహాయక సంఘాల సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వాహనాల ద్వారా లబ్ధిదారులను తీసుకెళ్లి జియో ట్యాగింగ్ చేయించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని, నిర్దేశిత లక్ష్యాల మేరకు రోజువారీ స్టేజ్ అప్డేషన్ ప్రక్రియను నిర్వహించాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. యంత్రాంగానికి అన్ని విధాలుగా సహకరించి పనుల్లో చురుకైన కదలిక వచ్చేలా చర్యలు చేపట్టాలని గుత్తేదారులకు సూచించారు. జిల్లాలోని ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇతర అంశాలపై గృహనిర్మాణ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, ఈపీడీసీఎల్, ఇంజినీరింగ్, సచివాలయ సంక్షేమ కార్యదర్శులతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. స్టేజ్ అప్డేషన్ లో భాగంగా ప్రత్యేక వాహనాల ద్వారా లబ్ధిదారులను లేఅవుట్ వద్దకు తీసుకెళ్లి జియో ట్యాగింగ్ చేయించాలని ఆదేశించారు. సచివాలయ సంక్షేమ కార్యదర్శి లబ్ధిదారులను మొబలైజ్ చేయాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లబ్ధిదారులకు అన్ని విధాలుగా సహకరించి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనికి జోనల్ కమిషనర్లు పూర్తి సహకారం అందించాలని, గైడ్ చేయాలని చెప్పారు.



లే ఔట్లలో అప్రోచ్ రోడ్లు పక్కగా వేయాలని, నీరు అందించాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. ముందు పని చేయించే అధికారి విశ్వాసంగా ఉండాలని.. లబ్ధిదారుల్లో నమ్మకం కల్పించాలన్నారు. గుత్తేదారులు బాధ్యతగా వ్యవహరించాలని, నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చొరవ చూపాలని నిర్దేశించారు. ఇకపై ఎవరూ నిర్మాణాల విషయంలో కారణాలు చెప్పొద్దని.. పనిపై శ్రద్ధ పెట్టి మరింత పురోగతి సాధించాలని హితవు పలికారు. సమావేశంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన పనులు, సాధించిన ప్రగతి గురించి గృహ నిర్మాణ శాఖ పీడీ అఖిల వివరించారు.

సమావేశంలో వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, గృహనిర్మాణ శాఖ అధికారులు, గుత్తేదారులు, వర్చ్యువల్ విధానంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాలను ప్రకృతి విపత్తుగా పరిగణించాలి : డిసిసి తీర్మానం



**విజయనగరం:** జిల్లాలో ఈనెల 7,8 తేదీల్లో వాయుగుండం కారణంగా కురిసిన భారీవర్షాల ప్రభావం వల్ల రైతులకు పంటనష్టంతో పాటు, పలు ప్రభుత్వ శాఖల ఆస్తులకు పెద్దఎత్తున నష్టం వాటిల్లిన దృష్ట్యా దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించాలని కోరుతూ జిల్లా స్థాయి బ్యాంకర్లు, జిల్లా అధికారుల కమిటీ సమన్వయ సమావేశంలో తీర్మానం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, డిసిసి ఛైర్మన్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన డిసిసి అత్యవసర సమావేశంలో తీర్మానం చేశారు. జిల్లాలో సెప్టెంబరు 8న ఒక్క రోజులోనే 18 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతోపాటు, వరుసగా రెండు మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలతో వరి, ఇతర ఉద్యానపంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. దీనితోపాటు రోడ్లు, వంతెనలు, సాగునీటి వనరులు ఇతర అస్తులకు నష్టాలు జరిగాయని పేర్కొన్నారు. కోళ్ల వంటి పశుసంపదకు కూడా పలు ప్రాంతాల్లో నష్టం జరిగిందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని జిల్లాలో కురిసిన వర్షాలను ప్రకృతి విపత్తుగా పరిగణించి తదనంతర చర్యలు చేపట్టాలని కోరుతూ తీర్మానాన్ని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నట్టు వెల్లడించారు.

జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, లీడ్ జిల్లా మేనేజర్ రమణమూర్తి, నబార్డు ఏ.జి.ఎం. నాగార్జున, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరెక్టర్ కళ్యాణచక్రవర్తి, సిపిఓ బాలాజీ, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, మెప్మా పి.డి. సుధాకర్, ఉద్యానశాఖ ఏ.డి. జమదగ్ని, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, మత్స్యశాఖ డి.డి. నిర్మలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

**కౌలు రైతుల రుణాలను ముమ్మరం చేయాలి**

జిల్లాలో కౌలు రైతులకు రుణాలు అందించే కార్యక్రమాన్ని బ్యాంకులు మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ బ్యాంకర్లను కోరారు. కౌలు రైతులకు రుణాలు అందించే కార్యక్రమంపై డిసిసి సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. 2333 మంది కౌలు రైతులకు రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తులు పంపించామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామారావు వివరించారు. వీరందరికీ వెంటనే ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని సూచించారు.

# భువనేశ్వర్ స్టేషన్‌లో రైళ్ల రాక సమయాల సవరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** టెర్మినల్ పరిమితుల కారణంగా, కింది రైళ్ల కోసం భువనేశ్వర్ స్టేషన్‌కు రాక సమయాలు దిగువ వివరించిన విధంగా సవరించబడ్డాయి

1. రైలు నెం.22881 పూణే - భువనేశ్వర్ SF వీక్లీ ఎక్స్‌ప్రెస్ 19.09.2024న పూణేలో బయలుదేరి 16:45 గంటలకు బదులుగా 17:00 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.
2. రైలు నం.12829 MGR చెన్నై సెంట్రల్ - భువనేశ్వర్ SF వీక్లీ ఎక్స్‌ప్రెస్ MGR చెన్నై సెంట్రల్ నుండి 20.09.2024న బయలుదేరుతుంది
3. రైలు నం.17016 సికింద్రాబాద్-భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్ 22.09.2024న సికింద్రాబాద్‌లో బయలుదేరి 15:25 గంటలకు బదులుగా 15:40 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.
4. రైలు నం.22880 తిరుపతి - భువనేశ్వర్ SF వీక్లీ ఎక్స్‌ప్రెస్ 22.09.2024న తిరుపతిలో బయలుదేరి 05:55 గంటలకు బదులుగా 06:10 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.
5. రైలు నెం.22872 తిరుపతి - భువనేశ్వర్ SF వీక్లీ ఎక్స్‌ప్రెస్ 23.09.2024న తిరుపతిలో బయలుదేరి 05:55 గంటలకు బదులుగా 06:10 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై ప్రభుత్వం స్పష్టత ఈయాలి - సీఐటీయూ




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఈయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంను వ్యతిరేకస్తూ సీఐటీయూ అధ్వర్యంలో తగరపువలస జాతీయ రహదారి వైఎస్ఆర్ విగ్రహం వద్ద మంగళవారం రాస్తారోకో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా సీఐటీయూ నాయకులు రవ్వ నర్సింగ రావు మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయం పై కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించవలసిన ప్రభుత్వం ప్రైవేటీకరణ కు పూనుకొంటున్నదని ఆయన ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయించడం, నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమం లో నాయకులు నమ్మి నాయుడు, పెంటరాజు, రమణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకోసం రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు జయప్రదం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, పూర్తిస్థాయి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రాస్తారోకోలు జయప్రదం అయ్యాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో రాస్తారోకోలు ప్రజల స్పందనతో జరిగాయి. శాంతియుతంగా జరుపుతున్న రాస్తారోకో లను స్టీల్‌ప్లాంట్ ఎదురుగా , పాత గాజువాక జంక్షన్‌లోనూ, హైవే మీద జరిగిన రాస్తారోకోను భగ్నం చేయడానికి పోలీసు ప్రయత్నం చేసి విఫలమైయారు. ఈ సందర్భంగా 65మందిని పోలీసులు అరెస్టు చేసారు. గతం మూడున్నర సం॥రాల్లో ఎన్నడూ లేని విధంగా పోలీసులు అరెస్టులను పూనుకోవడాన్ని విశాఖ ఉక్కు పోరాట కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

విశాఖ స్టీల్‌ప్లాంట్ నడిపేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందిస్తున్నామని 45 రోజులు సమయం కావాలని కేంద్ర ఉక్కు శాఖామంత్రి శ్రీ కుమారస్వామి గారు 11-07-2024న విశాఖ స్టీల్‌ప్లాంట్ సందర్శన సందర్భంగా హామీ ఇచ్చారు. 2 నెలలు గడిచిన స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ మరింత దిగజారింది. ఉక్కు ఉత్పత్తి కుదిస్తున్నారు. 3 బ్లాస్ట్ ఫర్నిస్ గానూ, ఒక బ్లాస్ట్‌ఫర్నిస్‌ను నడపాలని నిర్ణయించారు. దీనివలన ప్రతినెల 450 కోట్లు రూ॥లు నష్టం కలుగుతుంది.

ఈ సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో విలీనం చేయాలి. విశాఖ స్టీల్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలి. విశాఖ స్టీల్‌కు అవసరమైన కోకింగ్ కోల్, ఐరన్‌వోర్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కోకింగ్ కోల్, ఐరన్‌వోల్ ప్రభుత్వ సంస్థల వద్ద పుష్కలంగా వున్నాయి. వాటిని విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించాలి. ఇది సెయిల్ మరియు విశాఖ స్టీల్‌ప్లాంట్ ద్వారా సాధ్యం. స్టీల్‌ప్లాంట్ నడిపేందుకు అవసరమైన వర్కింగ్ కేపిటల్ కేటాయించాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తక్షణం జోక్యం చేసుకొని వారు గతంలో ఇచ్చిన స్టీల్ ఉద్యోగుల హామీని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

**పంచాంగం**

బుధవారం 11 -09-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
భాద్రపద మాసం

| | |
|---|---|
| తిథి | : బ. అష్టమి సా. 06.13 |
| నక్షత్రం | : జ్యేష్ట సా. .05.22 వ. |
| వర్జ్యం | : రా. 1.33 ల 3.12 |

# జవహార్ నవోదయ ప్రవేశ ప్రకటన

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశవ్యాప్తంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి సంబంధించిన ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదలైంది. విశాఖపట్నం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-2026 విద్యాసంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందేందుకు అర్హులైన ఐదో తరగతి చదువుతున్నవిద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ విడుదలైందని అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు అంతర్జాలం ద్వారా ఆన్‌లైన్‌లో నవోదయ అధికారిక వెబ్‌సైట్ https:// navodaya.gov.in ద్వారా లింక్ చేయ బడిన నవోదయ విద్యాలయ సమితి వెబ్సైట్ అడ్మిన్ పోర్టల్ https://cbseitms.rcil.gov.in/nvs/ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు 16 సెప్టెంబర్, 2024 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని, 'జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్(జేఎన్‌వీఎస్‌టీ) 2025' ద్వారా అడ్మిషన్స్ ఇస్తారని , ప్రవేశ పరీక్ష తేదీ జనవరి 18, 2025 వ తేదీన ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించనున్నారని ఈ అవకాశాన్ని విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డా॥ చంద్రశేఖర్ తెలిపారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ కొరకు చివరి తేది:16/09/2024.

# జివిఎంసి 4వ జోన్ లో వేలంపాట నిర్వహణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ జడ్జికోర్టు ఎదురుగా వున్న వాణిజ్య సముదాయాలలోని పలు దుఖాణాలకు, అంబేద్కర్ కళ్యాణ మండపం, రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని ఇన్ చార్జ్ జోనల్ కమిషనర్ మరియు కార్యనిర్వహక ఇంజినీరు బి.హెచ్.సంతోషి కుమారి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు.

పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 25-09-2024 న (బుధవారం) ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని ఇన్ చార్జ్ జోనల్ కమిషనర్ తెలిపారు.

మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆమె తెలిపారు.

# సి.ఎం.సహాయనిధికి పలువురు విరాళాలు



**విజయనగరం:** విజయవాడలోని వరద బాధితులను ఆదుకొనేందుకు సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని పలువురు స్పందించి విరాళాలు ఇస్తున్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంకు చెందిన 30 మంది రెగ్యులర్ ఉద్యోగులు తమ ఒకరోజు జీతాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందజేశారు. ఈ మేరకు రూ.1,45,730ల మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు యునివర్సిటీ వి.సి కట్టి మని చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

విజయనగరం పట్టణానికి చెందిన కిలపర్తి అప్పారావు సి.ఎం.సహాయనిధికి విరాళంగా ఇస్తున్న రూ.25 వేలు మొత్తానికి సంబంధించిన చెక్కును, పున్నయ్యచెట్టియార్ విరాళంగా ఇస్తున్న రూ.10 వేలు మొత్తానికి చెందిన చెక్కును శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజు మంగళవారం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు అందజేశారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

# విశాఖ సమాచారమ్

బుధవారం 11-09-2024


## విద్యుద్దీకరణలో అగ్రగామి

'నిక్ ఫెర్రిస్' అనే యూకే కి చెందిన జర్నలిస్టు.

ఇతను ముఖ్యంగా 'ఎనర్జీ' అంటే అన్ని రకాల ఇంధనాలు గురించి డాటా ఆధారంగా వివిధ అంతర్జాతీయ పత్రికలలో వ్యాసాలు రాస్తూ ఉంటాడు. ఇతను ప్రస్తుతం ఎనర్జీ మానిటర్‌లో సీనియర్ డేటా జర్నలిస్ట్.

ఈయన 'ఫ్యూచర్ రైల్' అనే మేగజైన్ కి భారతీయ రైల్వే ఎలెక్ట్రీఫికేషన్ గురించి ఒక వ్యాసం రాశారు. ఆ వ్యాసం తెలుగులో క్లుప్తంగా:

" కేవలం ఐదేళ్లలో భారతదేశం తన రైల్ నెట్‌వర్క్‌లో 45% విద్యుద్దీకరణ చేసింది" అంటూ నిక్ ఫెర్రిస్ రైల్ ట్రాక్ విద్యుదీకరణలో ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలను భారతీయ రైల్వే ఎలా అధిగమించిందో వివరిస్తూ వ్యాసం రాసాడు.

ఎలక్ట్రిక్ రైలు రవాణా భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1925లో ముంబయి శివారు ప్రాంతాల నుండి నగరంలోకి త్వరితగతిన సబర్బన్ సేవలను అందించడానికి 16 కి.మీ. రైల్వే విభాగం విద్యుద్దీకరించబడింది.

1980ల వరకు, రైల్వే నెట్‌వర్క్ ఎక్కువగా ఆవిరితో నడిచేది. ఆధునికీకరణ ప్రయత్నాలు డీజిల్ లోకోమోటివ్‌ను ప్రవేశపెట్టాయి - అయితే డీజిల్ ఇంజిన్స్ వాడుక ఇంధన భద్రతకు సంబంధించిన కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. ఎందుకంటే ముడి చమురు కోసం భారత దేశం 80% దిగుమతులపై ఆధారపడుతుంది.

2014కి ముందు అన్ని సంవత్సరాలలో కలిపి అంటే 1947 నుండి 2014 వరకు అంటే 67 సం. లలో 21,801 కి.మీ ట్రాక్ విద్యుద్దీకరణ చేయబడితే... 2014 నుండి 2023 కి అంటే 9 సం. లలో దాదాపు 40,000 కి.మీ విద్యుదీకరించబడింది. 1 జనవరి 2024 నాటికి దేశంలో 94% లైన్లు విద్యుదీకరించబడ్డాయి

భారతీయ రైల్వే డేటా ప్రకారం, 2014 నుండి రైల్వే విద్యుదీకరణపై మొత్తం వ్యయం INR4.65 లక్షల కోట్లు కంటే ఎక్కువ. డీజిల్ లోకోమోటివ్‌లు పూర్తిగా ఉపసంహరించడానికి వాటిని ఎలక్ట్రిక్ సమానమైన వాటితో భర్తీ చేయడానికి కొంత సమయం పడుతుంది, కానీ ఇప్పటికే గణనీయంగా మారింది. డిసెంబర్ 2023 నాటికి 10,238 ఎలక్ట్రిక్ మరియు 4,543 డీజిల్ లోకోమోటివ్‌లు ఉన్నాయి.

ప్రపంచంలోనే అత్యంత పొడవైన రైలు నెట్‌వర్క్‌ని కలిగి ఉన్న USలో విద్యుదీకరణ నత్త నడక వేగంతో జరుగుతోంది, ప్రస్తుతం US ట్రాక్‌లలో కేవలం 1% విద్యుదీకరించబడింది.

2045 సం.టార్గెట్ గా పెట్టుకుంది అమెరికా.

UKలో 2050 సం.టార్గెట్ గా పెట్టుకుంది. యూకే లో ప్రస్తుతం 38% ఎలక్ట్రిక్ వద్ద ఉంది. నెట్‌వర్క్ రైల్ ఏడాదికి 448కిమీ ట్రాక్‌ను విద్యుదీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది, అయితే 2022లో కేవలం 2.2కిమీ మాత్రమే విద్యుదీకరించగలిగింది.

ఇంత పెద్ద రైల్వే నెట్ వర్క్ కల భారత్ లో ఇంత త్వరితగతిన విద్యుద్దీకరణ చేయడం చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది అని ఢిల్లీకి చెందిన పరిశోధనా సంస్థ అయిన ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ లో అసోసియేట్ డైరెక్టర్ అయిన షరీఫ్ కమర్ చెప్పారు. ఈ విద్యుదీకరణ విజయానికి కీలకం నిధులు అందించడం, వేగంగా అనుమతులు ఇవ్వడం, వేగవంతమైన సేకరణ, నిర్మాణం. ఇవే కాకుండా ఖర్చు విషయం లోనూ నిర్ణయాలు తీసుకునే విషయం లోనూ అధికారాల వికేంద్రీకరణ వల్లే ఇది సాధ్యపడింది అని షరీఫ్ కమార్ చెప్పారు అని నిక్ ఫెర్రిస్ వ్యాసం లో రాసాడు.

హై వే నెట్ వర్క్ వేగంగా పెంచుతున్నా లేదా రైల్వే విద్యుద్దీకరణ వేగంగా చేస్తున్నా వీటి వెనుక ముఖ్య ఉద్దేశం క్రూడ్ ఆయిల్ దిగుమతులను తగ్గించి తద్వారా దేశ బడ్జెట్ పై భారం తగ్గించడం.

మోదీ ఆధ్వర్యంలో దేశంలో గత 10సం. లలో అన్ని ముఖ్య రంగాల్లో ఎంత వేగంతో పనులు జరుగుతున్నాయో మన మెయిన్ స్ట్రీమ్ మీడియా ప్రత్యేకంగా పేర్కొనడం లేదు, ముఖ్యంగా ప్రాంతీయ పత్రికలు అసలు పట్టించుకోవడం లేదు. అందుకే సామాన్య జనాలకు తెలియడం లేదు.


ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-WAT-SOUTH-30-2024, తేది. 30.08.2024

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (ADEN)/ MYD/వాల్తేరు (WAT) వారి పరిధిలో సింహాచలం స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం. 2 దిశగా చంద్రానగర్ గ్రామంనకు 3 మీటర్ల వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జి (FOB) విస్తరణ.

సుమారు పని విలువ: ₹9,32,80,025.87, బయానా: ₹6,16,400.00, పని పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 24.09.2024న 1500 గంటలు.

ఇట్టి ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏవైనా మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయుటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-508/P/24-25


## సముద్రంలో బ్రిడ్జ్ ఎలా నిర్మిస్తారో తెలుసా?



ముందుగా నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ను రూపొందించుకొని.. ఆ ప్రాంతంలో నీటి ప్రవాహ వేగం, లోతు వంటివి తెలుసుకుంటారు. వాటి ప్రకారం.. నీటిని ఎలా పక్కకు మళ్లించాలో నిర్ణయించుకుంటారు.

ఇందుకు పలు మార్గాలు ఉన్నాయి. అందులో 'Cofferdam' పద్ధతి మొదటిది. ఈ Cof- ferdam ప్రకారం.. ఏ ప్రాంతంలో అయితే పిల్లర్ ఫౌండేషన్ వేయాలో ఆ ప్రాంతంలో నీటి కన్నా ఎత్తుగా ఉండేట్లు రౌండ్‌గా మట్టిని వేస్తారు.

ఆ తర్వాత అందులో నుంచి నీటిని బయటకి తీసి పిల్లర్ నిర్మాణం చేపడతారు. ఇది చెప్పడానికి చాలా సులభంగా అనిపించినా చేయడం మాత్రం చాలా కష్టం.

ఇక రెండో పద్ధతి ఏంటంటే.. పెద్దపెద్ద ఇనుప పైపులను షిప్ల సాయంతో బ్రిడ్జ్ కట్టాలనుకున్న ప్లేస్‌కి తీసుకెళ్తారు. మెషీన్ల సాయంతో ఆ పైపులను నీటిలో నిలబెడతారు. వాటిని చాలా లోతు వరకు పంపించి పనులు ప్రారంభిస్తారు. అయితే ఈ నిర్మాణాలు అనుకున్నంత సులువు కాదు.

చిన్న తేడా జరిగినా.. పెద్ద ప్రమాదం ఏర్పడుతుంది. అందుకే ఇంజనీర్లు ప్రతి మిల్లీమీటర్ తేడా లేకుండా కొలతలను తీసుకోవాల్సి ఉంటుంది.

## అయోధ్య రామ మందిరంపై జీఎస్టీ ఎన్ని కోట్లంటే...!




అయోధ్యలో బాల రాముడి మందిర నిర్మాణం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఆదాయం సమకూరుతుందని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వెల్లడించారు.అయోధ్యలో జరిగిన ఓ సన్మాన కార్యక్రమంలో చంపత్ రాయ్ మాట్లాడుతూ.. రామ మందిరం సహా 70 ఎకరాల్లో ట్రస్టు చేపట్టిన 18 ఆలయాల నిర్మాణంపై జీఎస్టీ రూపంలో కేంద్రానికి రూ.400 కోట్లు సమకూరుతుందని చెప్పారు. ఇది కేవలం అంచనా మాత్రమేనని, నిర్మాణాలు పూర్తయ్యాక ఆ మొత్తం ఇంకా పెరగవచ్చని వివరించారు.

ఆలయాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి మినహాయింపులు ఆమోదించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా మినహాయింపు కోరబోమని వెల్లడించారు. జీఎస్టీ పూర్తిగా వంద శాతం చెల్లిస్తామని తెలిపారు. రామమందిర నిర్మాణానికి ప్రపంచం నలుమూలల నుంచి విరాళాలు వచ్చాయని, ఒక దశలో విరాళాలు పంపించ వద్దంటూ విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. రామ భక్తులు పంపిన విరాళాలతో బాల రాముడి మందిరాన్ని విశాలంగా, అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

ఒక్కరోజే 2 లక్షల మంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందిలేకుండా రామయ్యను దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం జరిగిన ఉద్యమంలో ఎంతమంది భక్తులు, ఎన్ని కుటుంబాలు ఇబ్బంది పడ్డాయన్నది నాకు తెలియదు. అయితే, రాముడి గుడి కోసం జరిగిన ఈ యజ్ఞం వెయ్యేళ్ల స్వాతంత్ర్య పోరాటానికి తక్కువేమీ కాదని, ప్రజలందరి సంక్షేమం కోసం జరిగిందని చంపత్ రాయ్ అన్నారు.

## ముంపుకు గురైన ప్రాంతాలను పర్యటించిన హోం మంత్రి అనిత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం లో ముంపు గురైన వివిధ ప్రాంతాలను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఇందులో భాగంగా కోటవురట్ల మండలం ఇదేసమ్మ వాగు కోతకు గురవడంతో ఆమె జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ లతో కలిసి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించమని అధికారులను ఆదేశించారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు నిర్దేశిత ప్రమాణాలు పాటించాలి



**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ప్రమాణాలను విధిగా పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సాలూరు పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలను(సాయి రమ్య నర్సింగ్ హోమ్, రఘు నర్సింగ్ హోమ్, లక్ష్మి హాస్పిటల్)మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ల ధ్రువపత్రాలు, రెన్యువల్స్ సకాలంలో చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది అర్హత వివరాలపై ఆరా తీశారు. స్కానింగ్ నమోదు వివరాల రికార్డును పరిశీలించి, స్కానింగ్ కు గల కారణాలను తెలుసుకున్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం సంబంధించిన పోస్టర్లు ను పరిశీలించి ఆ నిబంధలను తప్పకుండా పాటించాలని మరియు ఫార్మ్-ఎఫ్ అనగా గర్భిణీ యొక్క స్కానింగ్ సమ్మతి పత్రము నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలకు వచ్చిన గర్భిణీ తో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. ఆసుపత్రులలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ తీరును పరిశీలించారు. టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల నిర్వహణను పరిశీలించారు. నోటిఫైడ్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, కుక్క కాటు, పాము కాటు చికిత్స వివరాలను వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మామిడిపల్లి గ్రామంలో క్రొత్తగా ఏర్పాటు చేసిన బాలాజీ లేబరేటరినీ తనిఖీ చేసి నిర్దేశిత ప్రమాణాలను అమలు చేస్తున్న తీరును పరిశీలించారు.

**గర్భిణీల వసతి గృహం పరిశీలన**

సాలూరు పట్టణ పరిధిలో ఉన్న గిరి శిఖర గర్భిణీ ల వసతి గృహాన్ని జగన్మోహనరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ గర్భిణీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలు, పోషకాహారం వివరాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 16 మంది గర్భిణీలు ఉండగా ఎక్కువగా తోనాం, జీఎన్ పేట పీహెచ్సీల పరిధిలో గిరిశిఖర గ్రామాల నుండి వచ్చినట్లు గుర్తించారు. ప్రతీ రోజూ వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ ఉండాలని, వసతిగృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కార్డులలో వారి ఆరోగ్య వివరాల నమోదును పరిశీలించి పలు సూచనలు చేశారు. అప్పుడే అక్కడకు చేరేందుకు వచ్చిన గర్భిణీ వివరాలు తెలుసుకున్నారు. పోషకాహారం గర్భిణీలకు పోషకాహార మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. వారి ఆరోగ్య తనిఖీల అవసరాల నిమిత్తం వినియోగిస్తున్న వాహనాల సిబ్బంది తో మాట్లాడుతూ సత్వరమే స్పందించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో ఆరోగ్య శాఖ డెమోలు వై.యోగేశ్వర రెడ్డి., వి.సన్యాసిరావు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వరదల వలన ప్రభావితం అయిన కస్టమర్లకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందిస్తుంది

**పూణే, (విశాఖ సమాచారమ్):** తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి మరియు ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయి. భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తన నిబద్ధతను చాటిచెప్తుంది.

ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుంది, ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయింది. కస్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన మరియు సమర్థవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టింది, ఇది వారికి కొంత ఉపశమనం కలిగిస్తుంది. కస్టమర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడింది, అవాంతరాలు లేకుండా క్లెయిమ్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. బజాజ్ అలియంజ్ కస్టమర్ల భద్రతకు హామీ ఇవ్వడానికి మరియు అవసరమైనప్పుడు వారి క్లెయిమ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రభావిత ప్రాంతాల్లోని వారిని సంప్రదిస్తుంది. ఈ కష్ట కాలంలో పాలసీదారులు తమ జీవితాలను పునర్నిర్మించడంలో సహాయపడటానికి అందుబాటులో ఉన్న అన్ని వనరులను సేకరించడానికి కంపెనీ కట్టుబడి ఉంది.

## సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పై అవగాహన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన కార్యక్రమం lo భాగం గా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుపై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భీమిలి వాసవి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన విద్యుతశాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ( ఆపరేషన్ జోన్ -3) పోలాకి శ్రీనివాసరావు ఇండ్లు, వ్యాపార భావనల పై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాట్లు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ, పథకం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు,విద్యుత్ శాఖ డిఈ రమేష్, భీమిలి, చిట్టివలస విద్యుత్ ఉప కేంద్రాల సహాయ ఇంజనీర్లు సకరయ్య, బొట్ట రవి, జి వై రవికుమార్, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున బోయవీధి సాగరతీరం వద్ద రక్షణ గోడ నిర్మించాలి





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అక్టోబర్ 12 న సంభవించిన హుదూద్ తుఫాన్ ఫలితం గా భీమిలి సాగర తీరం పూర్తిగా కొట్టికుపోయి హుదూద్ ఘటన కు ప్రత్యక్ష సాక్ష్యం గా నిలిచింది. అయితే అప్పట్లో సాగరతీరం చుట్టూ రక్షణ గోడ నిర్మించాలనే ప్రతిపాదన సాకరం కాకుండ నేటికీ వెక్కిరిస్తూనే ఉన్నది. ఫలితం నేడు సాగరతీరం కు ఆనుకొని ఉన్న మత్స్యకార గ్రామం బోయవీధి ప్రమాదం అంచున ఉన్నది. ఎప్పుడు సముద్రం పొంగి నీరు ఊళ్లోకి వచ్చి ముంచివేస్తుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. 2014 లో సంభవంచిన హుదూద్ భీమిలి ని ఒక చూపు చూసింది. ఎక్కడ చూసిన చెట్లు కూలిపోవడం, ఇళ్లు,విద్యుత్ స్తంభాలు నేల కూలడం, ముఖ్యం గా సాగరతీరం పూర్తిగా ధ్వంసం అవ్వడం తో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా భీమిలి కి వచ్చి భయానక దృశ్యాలను చూసి చలించిపోయారు. ఆ తరువాత అప్పటి భీమిలి ఎం ఎల్ ఏ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి( ప్రస్తుత ఎం ఎల్ ఏ) సాగరతీరం పరిశీలించి మత్స్యకార గ్రామాల రక్షణ కోసం సాగరతీరం చుట్టూ రక్షణ గోడ నిర్మిస్తామని మత్స్యకార ప్రజలకు స్పష్టం గా హామీ ఇచ్చారు. మరి హామీ కార్యరూపం దాల్చక అప్పటినుండి 2019 వరకు అలాగే ఉండిపోయింది.

**వైసిపి ప్రభుత్వ హయాంలో:** 2019 లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత భీమిలి ఎం ఎల్ ఏ గా, కొన్నాళ్ళు మంత్రి గా ఉన్న అవంతి శ్రీనివాసరావు సాగరతీరం ను పరిశీలించి తెలుగుదేశం ప్రభుత్వం చేయలేనిది తాను చేసి చూపిస్తానని సాగరతీరం కు రక్షణ గోడ నిర్మిస్తామని మత్స్యకారులను నమ్మించే విధంగా ఉత్తర ప్రగల్భాలు పలికారు. అయన హయాంలో కూడా అది నెరవేరలేదు. ఇది ఇలావుంటే రోజు రోజుకు సాగర తీరం కోతకు గురౌతున్నది అలాగే వర్షాలు కురిసిన,అల్ప పీడనాలు ఏర్పడిన, సముద్రంపొంగి బోయవీధి లోకి సముద్రపు నీరు చేరి ఎక్కడ ఇళ్లు మునిగిపోతాయో అని మత్స్యకార ప్రజలు బిక్కుబిక్కుమని కాలం వెళ్ళదీస్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన తమకు న్యాయం జరగడం లేదని వారు వాపోతున్నారు హుదూద్ సంభవించి 10 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ రక్షణ గోడ నిర్మిచలేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యం కు నిదర్శనం అని మత్స్యకారులు అంటున్నారు.

**ఇప్పటికయినా రక్షణ గోడను నిర్మించాలి :** కూటమి ప్రభుత్వం ఏర్పడి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం భీమిలి ఎం ఎల్ ఏ గా గంటా శ్రీనివాసరావు గెలుపొందడం వల్ల ఇప్పటికయినా 2014 లో ఇచ్చిన హామీ మేరకుతక్షణమే సాగరతీరం కు రక్షణ గోడ నిర్మించి మత్స్యకార గ్రామాలు ముంపునకు గురికాకుండా చూసి తమను అదుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

# కళ్లు హాయిగా



కళ్లు అలసినట్టు, పొడిబారినట్టు అనిపిస్తోందా? నొప్పి పుడుతున్నాయా? ఇలాంటి లక్షణాలకు చాలా కారణాలే ఉండొచ్చు. అన్నింటికన్నా ముఖ్యమైంది కళ్లను అతిగా వాడటం. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్ల వంటి పరికరాల తెరలను మరీ ఎక్కువ సేపు చూడటం కళ్లను ఒత్తిడికి గురిచేస్తాయి. వయసు మీద పడుతుండటమూ కారణం కావొచ్చు. మరి ఉపశమనం పొందటమెలా?

కళ్లకు అసౌకర్యం కలిగించే ముఖ్య కారణాల్లో ఒకటి రెప్పలు ఆడించకపోవటం. చదవటం, కంప్యూటర్‌తో పనిచేయటం వంటి సందర్భాల్లో తదేకంగా చూస్తుంటాం. రెప్పలు ఆడించటమూ తగ్గుతుంది. తగినంతగా రెప్పలు ఆడకపోతే కళ్లు పొడి బారతాయి. అసౌకర్యం కలుగుతుంది. కొందరికి కళ్లు పొడిబారే ముప్పు కాస్త ఎక్కువగానూ ఉంటుంది. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడ్డవారికి, మహిళలకు, కాంటాక్టు లెన్సులు వాడేవారికిది వచ్చే అవకాశం అధికం. యాంటీహిస్టమిన్ల వంటి కొన్ని రకాల మందులు, కొన్ని జబ్బులూ కళ్లు పొడిబారేలా చేయొచ్చు.

ఫ్యాను నుంచి లేదా కారులో గొట్టాల నుంచి ముఖానికి నేరుగా గాలి తగలటం మూలంగానూ కళ్లు పొడిబారొచ్చు. పొగ, ఈదురుగాలుల వంటివీ ఇందుకు దోహదం చేయొచ్చు. కాబట్టి ఇలాంటి వాటికి దూరంగా ఉండగలిగితే కళ్లు హాయిగా ఉంటాయి.

వయసు మీద పడటమూ కంటి ఒత్తిడికి దారితీస్తుంది. వృద్ధాప్యం ముంచుకొస్తున్నకొద్దీ దగ్గరి వస్తువుల మీద దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం తగ్గుతుంది. దీన్నే చత్వారం అంటారు. ఇందులో దృష్టి కేంద్రీకరించటానికి కళ్లు ఎక్కువ శ్రమ పడాల్సి వస్తుంది. దేన్నయినా దగ్గరి నుంచి చూస్తున్నప్పుడు మన కళ్లలోని కండరాలు సంకోచిస్తాయి. ఇతర కండరాల మాదిరిగానే ఇవి ఎక్కువసేపు సంకోచిస్తూ ఉన్నట్టయితే అలసిపోతాయి. క్రమంగా 40ల్లో దగ్గరి వస్తువులను చూడలేని స్థితి వస్తుంది.

పిల్లల్లోనూ: కళ్లు ఒత్తిడికి గురికావటం పెద్దలకే పరిమితం కాదు. అతిగా కళ్లను వాడటం వల్ల పిల్లలోనూ ఇది తలెత్తుతుంది. ఈ విషయాన్ని పిల్లలు చెప్పకపోవచ్చు. బదులుగా బలవంతంగా రెప్పలు కొట్టటం లేదా కళ్లు రుద్దుకోవటం చేస్తుంటారు. ఇప్పుడు ఎక్కువసేపు డిజిటల్ పరికరాల తెరలను చూడటమూ పిల్లల్లో హ్రస్వదృష్టికి కారణమవుతోంది. గత కొన్ని దశాబ్దాలుగా పిల్లల్లో హ్రస్వదృష్టి పెరుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**ఉపశమనమెలా?:** కొన్ని తేలికైన జాగ్రత్తలతో కళ్ల అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు. నిపుణులు 20-20-20 సూత్రాన్ని పాటించాలని చెబుతుంటారు. అంటే ప్రతి 20 నిమిషాలకోసారి కళ్లకు విశ్రాంతి నిచ్చి, 20 మీటర్ల దూరంలో ఉన్న వస్తువులను 20 సెకండ్ల పాటు చూడాలన్నమాట. డిజిటల్ పరికరాలు, టీవీలను చూస్తున్నప్పుడు తరచూ రెప్పలు ఆడించేలా చూసుకోవాలి.

అరచేతులను కాసేపు రుద్దుకొని, వెంటనే కళ్ల మీద పెట్టుకుంటే కొద్దిగా అలసట తగ్గుతుంది.

పిల్లలను ఆరుబయట ఆడుకోనివ్వటమూ మేలే. దీంతో దూరంగా ఉండే వస్తువులను ఎక్కువగా చూస్తారు. కళ్లకు హాయి కలుగుతుంది. ఇది హ్రస్వదృష్టి తగ్గటానికీ తోడ్పడుతుంది.

కళ్లు పొడిబారినప్పుడు కృత్రిమ కన్నీటి చుక్కలను వేసుకోవచ్చు. దీంతో కళ్లలో తడి మెరుగవుతుంది.

ఇంట్లో గాలి మరీ పొడిబారకుండా చూసుకోవాలి. వీలైతే హ్యూమిడిఫయర్ పెట్టుకోవాలి. ఎయిర్ కండిషన్‌ను పరిమితంగా వాడుకోవాలి.

ఎండలో బయటకు వెళ్లినప్పుడు చలువద్దాలు ధరించాలి. యూవీఏ, యూవీబీ రేడియేషన్ రెండింటినీ 99 నుంచి 100 శాతం వరకూ నిలువరించే సన్‌గ్లాసెస్ ఎంచుకోవాలి.

ఎప్పటికప్పుడు చూపును పరీక్షించుకొని కళ్లద్దాలు, కాంటాక్టు లెన్సులను సరిచేసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలి. తగినంత నీరు, ద్రవాలు తీసుకోవాలి. మంచి ఆహారం తినాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇలాంటి మంచి అలవాట్లతో కంటి, చూపు సమస్యలకు దారితీసే జబ్బుల ముప్పు తగ్గుతుంది.

పొగ అలవాటుంటే వెంటనే మానెయ్యాలి. ఇంట్లోనూ పొగలేవీ

# నడకలో జబ్బు ఆనవాళ్లు!

మనం అలవోకగా నడిచేస్తుంటాం గానీ నిజానికిదో అత్యంత సంక్లిష్ట ప్రక్రియ. కాళ్లు, చేతులు, కడుపు, వీపు, కటి భాగంలోని కండరాలు మెదడు మధ్య ప్రసారమయ్యే సంకేతాలు ఇందులో పాలు పంచుకుంటాయి. సాఫీగా నడవటం, నడక వేగం మన ఆరోగ్యాన్నీ పట్టి చూపుతాయి. వృద్ధాప్యం ముంచుకొస్తున్న తీరునూ వివరిస్తాయి.

వయసు మీద పడుతున్నకొద్దీ కండర మోతాదు, బలం, నాణ్యత తగ్గుతూ వస్తుంటాయి. దీన్నే సార్కోపీనియా అంటారు. ఇది నలభయ్యో పడిలో మొదలవుతుంది. మరోవైపు నాడీ వ్యవస్థ కూడా క్షీణిస్తూ వస్తుంటుంది. శరీరం మొత్తమంతా విస్తరించి ఉన్న నాడుల సామర్థ్యం, నాడీ కణాల సంఖ్య తగ్గుతుంటాయి. 20-60 ఏళ్ల మధ్యలో ఏటా 0.1% చొప్పున నాడీకణాలు తగ్గుతాయని అంచనా. అరవై ఏళ్లు దాటాక వీటి క్షీణత వేగం మరింత పెరుగుతుంది. ఎవరైనా 90 ఏళ్ల వరకూ బతికారనుకోండి. వీరిలో 50 ఏళ్ల వయసు నాటితో పోలిస్తే 90 ఏళ్ల వయసులో మెదడు కణజాలం బరువు 150 గ్రాముల తక్కువగా ఉంటుంది. అందుకే నడకను శారీరక, మానసిక ఆరోగ్యానికి సూచికగా భావిస్తుంటారు. ఈ విషయం అధ్యయనాల్లోనూ బయటపడింది.



నాడీ క్షీణత సమస్యలతో: నడక వేగం తగ్గటం, సాఫీగా నడవకపోవటం పార్కిన్సన్స్ వంటి నాడీ క్షీణత సమస్యలకు తొలిదశ సంకేతమని చెప్పుకోవచ్చు. పార్కిన్సన్స్‌లో మెదడు నుంచి ఎముకలకు అంటుకొనే కండరాలకు సంకేతాలు అందటం అస్తవ్యస్తమవుతాయి. దీంతో నడిచే తీరు నెమ్మదిస్తుంది. ఒక తీరుగా నడక సాగదు. తడబడటం ఎక్కువవుతుంది. పార్కిన్సన్స్ తొలిదశలో ఇలాంటి లక్షణాలు సూక్ష్మంగా కనిపిస్తుంటాయి. నాడులు క్షీణించటం వల్ల అంగల మధ్య దూరమూ తగ్గుతుంది. ఒకో అంగ వేయటానికి ఎక్కువ సమయమూ పడుతుంది.

**పాదం ముందుకు వాలటంతో:** కాలు ముందు భాగాన మోకాలు నుంచి మడమ వరకూ ఉండే కండరాలు పాదాన్ని పైకి లాగి ఉంచుతాయి. దీని మూలంగానే మనం ముందుకు అడుగులు వేస్తున్నప్పుడు పాదం పైకి లేస్తుంది. కానీ కొందరిలో పాదం ముందుకు వంగిపోతుంటుంది (ఫుట్ డ్రాప్). దీంతో వేళ్లు నేలకు తాకి, కింద పడుతుంటారు. మధుమేహం మూలంగా నాడులు దెబ్బతిన్నవారిలో దీన్ని చూస్తుంటాం. కాలు మీద కాలు వేసి కూర్చోవటం లేదా ఎక్కువసేపు కొన్నిరకాల యోగాసనాలు వేయటమూ కారణం కావొచ్చు.

**రక్తనాళాలు కుంచించటంతో:** కొందరికి నడుస్తున్నప్పుడు పిరుదు కండరాల్లో నొప్పి మొదలై, అది కాలి వెనక నుంచి కిందికి పాకుతుంటుంది. పిక్క వరకూ నొప్పి విస్తరించొచ్చు. నడవటం ఆపేస్తే నొప్పి తగ్గుతుంది. దీనికి మూలం కాళ్లలో రక్తనాళాల లోపలి మార్గం సన్నబడటం. నడిచినప్పుడు నొప్పి పుట్టటం లేదా ఆగినప్పుడు నొప్పి తగ్గటాన్ని క్లాడికేషన్ అంటారు. రక్తనాళాల లోపలి మార్గం కుంచించుకుపోయినప్పుడు కాళ్లకు రక్త సరఫరా తగ్గుతుంది. నడుస్తున్నప్పుడు కాలి కండరాలకు ఎక్కువ ఆక్సిజన్ కావాలి. తగినంత రక్తం సరఫరా కాకపోతే ఆక్సిజన్ అంతగా అందదు. కండరాల్లో ఆక్సిజన్ లేకపోవటంతో లాక్టిక్ ఆమ్లం విడుదలవుతుంది. ఇది కండరాలు పట్టేసిన భావన కలిగిస్తుంది. నడక ఆపేసినప్పుడు కండరాలకు అంత ఆక్సిజన్ అవసరముండదు కాబట్టి నొప్పి తగ్గుతుంది. పొగ తాగటం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, మధుమేహం, కుటుంబంలో ఎవరికైనా రక్తనాళాల సమస్యలు ఉండటం వంటివి కాలి రక్తనాళాల లోపలి మార్గం కుచించటానికి కారణమవుతుంటాయి.

విటమిన్ల లోపంతో: విటమిన్ బి12 లోపంతోనూ నడుస్తున్నప్పుడు తడబడొచ్చు. పెద్దవారిలో బి12 లోపం లక్షణాలు బయట పడటానికి నెలలు, సంవత్సరాలు పట్టొచ్చు. కానీ నాడీ వ్యవస్థ పరిపక్వమవుతున్న పిల్లల్లో తక్కువ కాలంలోనే కనిపించొచ్చు. ఎందుకంటే నాడీ వ్యవస్థను కాపాడటంలో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుంది. మంచి విషయం ఏంటంటే- దీని లోపాన్ని సరిచేసుకోవటం తేలికే. మాత్రలు, అవసరమైతే ఇంజెక్షన్లతో భర్తీ చేసుకోవచ్చు. మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, మజ్జిగ వంటి బి12తో కూడిన ఆహారమూ ఎంతో ఉపయోగపడుతుంది.

**లోపలి చెవి ఇన్‌ఫెక్షన్లతో:** లేబీరైనైటిస్ వంటి లోపలి చెవి సమస్యలూ తాత్కాలికంగా నడక తీరును మార్చొచ్చు, తూలిపోయేలా చేయొచ్చు. ఇవి చాలావరకూ వాటంతటవే తగ్గుతాయి. చెవిలోని ద్రవం నుంచి అందే సంకేతాలతోనే మెదడు మనం నిల్చున్నామా, కూర్చున్నామా అనే విషయాన్ని నిర్ణయించుకుంటుంది. లోపలి చెవి ఇన్‌ఫెక్షన్‌కు గురైతే చెవిలోని ద్రవం కదలికలు అస్తవ్యస్తమవుతాయి. అప్పుడు చెవి నుంచి అందే సంకేతాలను పోల్చుకోవటంలో మెదడు తికమకపడుతుంది. కళ్లకు కనిపించే దృశ్యానికి, చెవి నుంచి అందే సంకేతాలకు పొంతన కుదరకపోవటం వల్ల తూలిపోయే ప్రమాదముంది.

# పార్శ్వనొప్పికి ముందే కళ్లెం



పార్శ్వనొప్పి (మైగ్రేయిన్) బాధితులకు.. ముఖ్యంగా తలనొప్పి మొదలవటానికి ముందు లక్షణాలు కనిపించేవారికి శుభవార్త. తొలి లక్షణాలు కనిపించగానే.. అంటే తలనొప్పి రావటానికి ముందే యూబ్రోజిపాంట్ అనే మందు వేసుకుంటే రోజువారీ జీవితాన్ని హాయిగా గడపొచ్చని తాజా అధ్యయనంలో బయటపడింది. పార్శ్వనొప్పితో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ఇది రావటానికి ముందు కొందరిలో వెలుగు, చప్పుడు భరించలేకపోవటం, మెడ నొప్పి లేదా మెడ బిగుసుకుపోవటం, తలతిప్పటం వంటి సంకేతాలు కనిపిస్తుంటాయి. ఇలాంటివారికి యూబ్రోజిపాంట్ మందు బాగా ఉపయోగపడుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. పార్శ్వనొప్పిలో కాల్సిటోనిన్ జీన్-రిలేటెడ్ పెప్టైడ్ రిసెప్టర్ (సీజీఆర్‌పీ) కీలక పాత్ర పోషిస్తుంది. యూబ్రోజిపాంట్ మందు దీన్ని నిలువరించటం ద్వారానే ప్రభావం చూపుతుంది. దీంతో రోజువారీ పనులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవచ్చని పరిశోధకులు వివరిస్తున్నారు.

# సూక్ష్మ లోపం పెద్దదే



ఐరన్, క్యాల్షియం, ఫోలేట్ వంటి సూక్ష్మ పోషకాలు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ మనదగ్గర వీటిని తగినంత మోతాదుల్లో తీసుకోవటం లేదని ద లాన్సెట్ గ్లోబల్ హెల్త్ పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంటోంది. మొత్తం 185 దేశాల్లో నిర్వహించిన ఈ అధ్యయనంలో ఆహారం ద్వారా తీసుకోవాల్సిన 15 సూక్ష్మ పోషకాల తీరుతెన్నులను పరిశీలించారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 70% మంది అయోడిన్, విటమిన్ ఇ, క్యాల్షియం వంటి వాటిని సరిపడినంత తీసుకోవటం లేదని వెల్లడైంది. మనదేశానికి వస్తే మగవారితో పోలిస్తే ఆడవారు అయోడిన్, విటమిన్ బి12, ఐరన్ తగినంత తీసుకోవటం లేదు. మగవారిలో మెగ్నీషియం, విటమిన్ బి6, జింక్, విటమిన్ సి లోపం కనిపిస్తోంది.

ఆడ, మగ ఇద్దరిలోనూ 10 నుంచి 30 ఏళ్ల వారు క్యాల్షియం లోపానికి ఎక్కువగా గురవుతున్నారు. ముఖ్యంగా దక్షిణాసియా, ఆగ్నేయాసియా, ఉప సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో ఈ ధోరణి మరింత ఎక్కువగానూ ఉంటోంది.

సూక్ష్మ పోషకాల లోపాలకు సంబంధించి పదేళ్లకు పైగా ఉన్న వివరాలను పరిశోధకులు విశ్లేషించి ఈ విషయాలను గుర్తించారు. ఇందుకు గ్లోబల్ డైటరీ డేటాబేస్‌లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని వాడుకున్నారు.

# రొమ్ముక్యాన్సర్‌కు తేనె చికిత్స

రొమ్ముక్యాన్సర్‌కు సహజ చికిత్స ఉంటే? అదీ తీయని తేనెలాంటిదైతే? అంతకన్నా కావాల్సిందేముంది? యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజెలిస్



(యూసీఎల్ఏ) శాస్త్రవేత్తలు అలాంటి తీపి కబురే అందించారు. మనుకా తేనె రొమ్ముక్యాన్సర్ కణాల వృద్ధిని 84% వరకూ తగ్గిస్తున్నట్టు గుర్తించారు. అదీ ఆరోగ్యకర కణాలకు ఎలాంటి హాని చేయకుండా, మరీ పెద్ద దుష్ప్రభావాలేవీ లేకుండా. అందుకే రొమ్ముక్యాన్సర్.. ముఖ్యంగా ఈస్ట్రోజన్ గ్రాహక (ఈఆర్) పాజిటివ్ రొమ్ముక్యాన్సర్ నివారణ, చికిత్సలో ఇది ప్రత్యామ్నాయ, సహజ పద్ధతి కాగలదని ఆశిస్తున్నారు.

అటు పోషకాహారంగా ఇటు ఔషధంగా ఉపయోగపడే న్యూట్రాస్యూటికల్స్ రోజురోజుకీ ప్రాచుర్యం పొందుతున్నాయి. గ్రీన్ టీ, ఒమేగా 3 కొవ్వులు, అశ్వగంధ జిన్‌సెంగ్ వంటివి వీటి కోవలోకి వచ్చేవే. ఇలాంటి పోషణ ఔషధాల్లో మనుకా తేనె గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

మామూలుగా తేనెటీగలు రకరకాల పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెను తయారుచేస్తాయి. కానీ మనుకా తేనె అలాంటిది కాదు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ఆగ్నేయాసియా ప్రాంతంలో పెరిగే ఒక టీ ట్రీ (లెప్టోస్పెర్మమ్ స్కోపేరియం) పువ్వుల మకరందాన్ని మాత్రమే తేనేటీగలు సంగ్రహించేలా చేసి, దీన్ని తయారుచేస్తారు. ఇది కాస్త జిడ్డుగా ఉంటుంది. దీనికి చాలా ఔషధ గుణాలున్నాయి. మనుకా తేనె యాంటీబ్యాక్టీరియా, యాంటీఆక్సిడెంట్ గుణాలను కలిగున్నట్టు అధ్యయనాల్లో తేలింది.

అంటే బ్యాక్టీరియాను నిర్మూలించటంతో పాటు వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్)నూ తగ్గిస్తుందన్నమాట. క్యాన్సర్ వంటి జబ్బులకు వాపు ప్రక్రియే బీజం వేస్తుండటం గమనార్హం.

తాజాగా మనుకా తేనె రొమ్ముక్యాన్సర్ నివారణ, చికిత్సకు తోడ్పడగలదని యూసీఎల్ఏ ప్రాథమిక అధ్యయనంలో తేలటం ఆసక్తి కలిగిస్తోంది. సంప్రదాయ కీమోథెరపీకి సహజ, తక్కువ విషతుల్యమైన ప్రత్యామ్నాయ చికిత్స రూపకల్పన దిశగా ఇది ఆశలు రేకెత్తిస్తోందని అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ డయానా మార్కోజ్ గర్బన్ చెబుతున్నారు. క్యాన్సర్ చికిత్సలో సహజ రసాయన మిశ్రమాల ప్రయోజనాలను పూర్తిగా అర్థం చేసుకోవటానికి మరింత పరిశోధనలు చేయాల్సిన అవసరమున్నప్పటికీ ఈ రంగంలో భవిష్యత్ పరిశోధనకు ఈ అధ్యయనం బలమైన పునాది వేసిందని అభిప్రాయపడుతున్నారు.

# పిల్లల్లో దీర్ఘ కొవిడ్ లక్షణాలు

కొవిడ్-19 ఇన్‌ఫెక్షన్ తగ్గినా కొందరికి చాలాకాలం లక్షణాలు వేధిస్తుంటాయి. ఈ దీర్ఘ కొవిడ్ పిల్లల్లో అరుదని, లక్షణాలూ పెద్దల మాదిరిగానే ఉంటాయని భావిస్తుంటారు. కానీ పిల్లల్లో ఇవి వేర్వేరుగా ఉంటున్నట్టు జామా పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. బడికి వెళ్లే వయసు (6-11 ఏళ్లు) పిల్లల్లో తలనొప్పి ఎక్కువగా ఉంటుంటే.. యుక్తవయసు (12-17 ఏళ్లు) పిల్లల్లో బలహీనత/అలసట అధికంగా ఉంటున్నాయని వివరించింది. బడికి వెళ్లే వయసు పిల్లల్లో 18 లక్షణాలు దీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. తలనొప్పి (57%), ఏకాగ్రత కుదరకపోవటం (44%), నిద్ర పట్టకపోవటం (44%), కడుపునొప్పి (43%) వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నట్టు తేల్చారు. పిల్లల్లో దీర్ఘ కొవిడ్ లక్షణాల తీరుతెన్నులను సరిగా గుర్తించలేనట్టయితే తగు చికిత్స చేయటం కష్టం. ఈ నేపథ్యంలో తాజా అధ్యయన ఫలితాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# నీట మునిగిన పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ బృందం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రకృతి విలయతాండం చేయడంతో గత మూడు రోజులుగా నదులు గెడ్డలు వాగులు, వంకలు తుఫాను వల్ల కురిసిన వర్షానికి అనకాపల్లి పట్టణం లో ఆవ ఖండంలో 1200 ఎకరాల్లో వరి నాట్లు నీటి మునిగి పోయిన విషయం రైతుల ద్వారా తెలుసుకొని మాజీ శాసనమండలి సభ్యులు నాగ జగదీష్ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు , తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఆవ ఖండం లో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం శారదా నదిపై ఉన్న గ్రోయిన్ మరమత్తులు చెయ్యకపోవ డంతో ఎల్లయ్య కాలువ చెర్లోపలి కాలువలు పులి కాలువ పూడికలు తీయకపోవడంతో మొత్తం వర్షం నీరు ఆవ ఖండంలోకి పోటెత్తడంతో 1200 ఎకరాల్లో మోకాళ్ళ లోతు వరద నీరుతో మునిగిపోయి ఉన్నాయని, ఇటీవల రైతులు వరి నాట్లు పూర్తి చేసుకున్నారని, అయినప్పటికీ పకృతి తుఫాను రూపంలో పంటల నష్టం జరుగుతుందని, వరి పూర్తిగా మునిగిపోవడం వల్ల కుళ్ళు పోయే ప్రమాదం ఉందని రైతులు నాగ జగదీష్ దృష్టికి తీసుకువచ్చారు. తుఫాను జాగ్రత్తలు ప్రభుత్వం హెచ్చరించడంతో జిల్లా కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులు తోటాడ మూలపేట రెగ్యులేటర్ గేట్లు ఎత్తివేయడం వల్ల నీరు వెళ్లి పోవడంతో అనకాపల్లికి వరద ముంపు తప్పిందని రైతులు తెలిపారని నాగ జగదీష్ అన్నారు. కాయగూరలు పండించిన రైతులు అందరికీ తీరని నష్టం వాటిలిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కోటిని రామకృష్ణ పార్లమెంటు కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు ఎలక్షన్ స్టార్ క్యాంపెయినర్ కాండ్రేగుల సత్యనారాయణ పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పట్టణ ఉపాధ్యక్షులు కుప్పిలి జగన్మోహన్ బోడి వెంకట్రావు రైతు నాయకులు బుద్ధ మహాలక్ష్మి నాయుడు యల్లమంచిలి బంగార్రాజు బుద్ధ సోమేశ్వరరావు ఆవకాండం రైతులందరూ పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-Central-WAT-23-2024, తేదీ. 04.09.2024

పని పేరు: ఈ క్రింది పి.వే పనులు నిర్వహించుట: అసిస్టెంట్ డివిజన్ ఇంజనీరు (ADEN)/కోరాపుట్ (KRPU) వారి పరిధిలో వాల్తేరు (WAT) డివిజన్ KK-I లైను నందు SL లైను పైన కిమీ 107/0 నుంచి కిమీ 218/4 మధ్యన (ప్యాచెస్‌లో) (1) 1.100 TR కిమీ పొడవునకు TSR(P) (2) 6.635 TR కిమీ పొడవునకు TBR.

సుమారు పని విలువ: ₹ 78,55,417.58, బయానా: ₹ 1,57,100.00, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 27.09.2024న 1500 గంటలు.

ఇట్టి ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: ఔత్సాహికులైన టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-510/P/24-25


# అల్పపీడనం కారణంగా ప్రజలు అప్రమత్తం గా ఉండాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల సంబవించిన తుఫానులను ఎదుర్కోనుటకు జిల్లాలో అవసరమైన ముందస్తుచర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత విశాఖపట్నం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్.పి. లతో ఇటీవల కురిసిన వర్షాలు, జిల్లాలలో జరిగిన నష్టాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్.పి. పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లాకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ జిల్లాలో ఒక మేజరు నీటిపారుదల ప్రాజెక్టు , నాలుగు మీడియం ప్రాజెక్టులు ఉన్నాయని వాటి సామర్ధ్యానికి లోపల నీటినిల్వలు ఉన్నాయని తెలిపారు. ఒరిస్సా రాష్ఠంలో వర్షాలు పడుతున్నాయని వాటిమూలంగా నీటి ప్రవాహం పెరిగే అవకాశమున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తగా నదిపరివాహక ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జిల్లాలో వర్షాలకు సంబంధించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలకు 134 ఎకరాలలో పండ్లతోటలు, 24 ఎకరాలలో పంటలకు నష్టం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలలో కంట్రోల్ రూం లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మారుమూల, గిరిశిఖర గ్రామాలలో గల గర్బిణీలను గర్జిణీ వసతిగృహలకు తరలించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో రెండు రాష్ట్ర రహదారులు, కూనేరు-రామభద్రపురం రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటికి వెంటనే మరమత్తులు నిర్వహించవలసి ఉందని, ప్రభుత్వానికి అంచనాలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. బ్రందాన్ని సాలూరులో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. గణేష్ విగ్రహ నిమజ్జనం చేయుటకు అవసరమైన ఏర్పాట్లు చేయడమైనదని, నిమజ్జన ప్రదేశాలలో గజఈతగాళ్లను సిద్ధం చేసామని, నీటిలో దిగకుండా భక్తులకు, మండపాల నిర్వాహకులకు ముందస్తు సూచనలు చేసినట్లు తెలిపారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఎస్.వి. మాధవరెడ్డి మాట్లాడుతూ పాచిపెంట, సాలూరు, కొమరాడ మండలాలలో ఎగువ కురిసిన వర్షాలకు గెడ్డలు ఆకస్మికంగా పొంగుతున్నాయని, ఇటీవల పాచిపెంట మండలంలో హర్యానా రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఉపాద్యాయులు గెడ్డలో కొట్టుకుపోయి చనిపోయారన్నారు. ఇటువంటి సంఘటన లను నివారించుటకు గెడ్డలపై గల కల్వర్టులు ఎత్తును పెంచాలని తెలిపారు. గెడ్డలు పొంగిన సంధర్బంలో తాత్కాలిక చర్యగా అక్కడ ప్రజలు రాకపోకలు జరుపకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి యిబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ నుండి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎస్.పి. తెలిపారు.

# కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి, మరియు జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రి పనిచేస్తున్న కార్మికులు సమస్యలు పై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శికోన లక్ష్మణ కోరారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆసుపత్రిలోని శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికులు 10రోజు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి లో పేద రోగులకు సేవలు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ సూపర్వైజర్ల నిరసనలు అధికారులు ప్రజా ప్రతినిధులుపట్టించుకోపోవడం చాలా బాధాకరం అని వాపోయారు.

(దళారీ) కాంట్రాక్టర్ల పెట్టడం వలన ప్రతి నెలా సక్రమంగా జీతాలు ఇవ్వకుండా వర్కర్ల జీవితాలతో వారు ఆటలాడుకుంటున్నారని లక్ష్మణ మండిపడ్డారు. కార్మికుల కష్టార్జితం దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడాకాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల అందరికీ ఈ నెల 15వ తేదీలోగా బకాయి ఉన్న అన్ని నెలల జీతాలు చెల్లించాలని, జీఓల ప్రకారం జీతాలు పెంచాలని, 2021 జూన్ నెల నుండి రావాల్సిన వేతనానికి తగిన పిఎఫ్ డబ్బులు మొత్తం లెక్కలు చెప్పూ జమ చేయాలని, ఇఎస్ఐ కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇఎస్ఐ పేరుతో వేతనంలో కట్ చేసుకున్న డబ్బులు మొత్తం తిరిగి కార్మికులుకు చెల్లించాలని ఈ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా 15వ తేదీ తరువాత నుండి విధులు భవిష్కరణ వంటి కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు కార్యక్రమం లో ఎస్. సొంతోష్, అడ్డా ప్రసాద్,నూకరాజు, రామ్ ప్రసాద్, కిరణ్,సుధీర్,వర ప్రసాద్,వెంకట లక్ష్మి, జగన్నాధ్ రావు,నారాయణ రావు, సన్యాసి రావు, కృష్ణ శివ,వరలక్ష్మి, రామకృష్ణ, వినోద్ పాల్గొన్నారు.

# ఏఎన్ఎంలకు స్టాఫ్ నర్సుల కౌన్సిలింగ్ ఆపాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు నర్సులను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు నర్సు గడచిన ఐదు రోజులుగా నిరసన తెలియజేస్తున్నారు. కేజీహెచ్ క్లాక్ టవర్ వద్ద కాంట్రాక్ట్ నర్సులు మంగళవారం ఐదో రోజు కూడా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సుల స్ట్రగుల్ కమిటీ స్టేట్ కో-ఆర్డినేటర్ నాయకులుజి. కోటేశ్వరరావు, సి.సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 11న ఏఎన్ఎం లకు స్టాఫ్ నర్సుగా పోస్టింగ్ ఇస్తూ నిర్వహించే కౌన్సిలింగ్ ను నిలిపివేయలన్నారు. పక్షంలో తమ నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు విధులకు ఆటంకం కలిగించకుండా శాంతియుతంగా అతి తక్కువ మందితో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. తమ నిరసనకు ఏ రాజకీయ పక్షం సంఘీభావం తెలుపకపోయినప్పటికీ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ బాసటగా నిలిచారన్నారు. కాంట్రాక్టు నర్సులకు తెలుగు శక్తి చొరవతో కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కార్యదక్షత పై తమకు నమ్మకం ఉందని ఖచ్చితంగా కాంట్రాక్టు నర్స్ లను స్టాఫ్ నర్సులుగా రెగ్యులర్ చేస్తారని భావిస్తున్నామన్నారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతేరాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఏది ఏమైనప్ప టికీ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ శాఖ ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ - 115 ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామరు. కే జి హెచ్ తో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11,500 మంది నర్సులు మేల్,ఫీమేల్ కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్నారన్నారు. నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల డిగ్రీ చేసినవారు, పీజీ చేసినవారు, పీహెచ్డీ చేసినవారు. కోవిడ్ కు ముందు నుంచి కూడా తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఎంపిహెచ్ డబ్ల్యూ పేరుతో నామ మాత్రపు శిక్షణ ఇచ్చారన్నారు. వారు ఎంత శిక్షణ పొందినప్పటికీ నర్సింగ్ లో డిగ్రీ, పీజీ, పీహెచ్డీ చేసిన వారితో సమానంగా నాణ్యమైన వైద్య సేవలను ఏఎన్ఎంలు అందించలేరని, ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు బి.శాంతికుమారి, కె.సూర్యకళ ,వి.వినీల,ఎస్.వరలక్ష్మి, ఎన్.శోభా రాణి, వి. శేఖర్ , సత్యనారాయణ పోరాట కమిటీ మెంబర్స్, హెడ్ సిస్టర్స్ ,రెగ్యులర్ స్టాఫ్ నర్సులు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితలకు 10.5 మెట్రిక్ టన్నుల కూరగాయలు పంపించిన విశాఖపట్నం రైతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నుంచి విజయవాడ వరద బాధితుల సహాయార్థం విశాఖపట్నం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ విశాఖపట్నం రైతు బజార్ రైతులు, వ్యాపారులు, మరియు జ్ఞానాపురం న్యూ హోల్సేల్ మార్కెట్ వ్యాపారులు సహకారంతో 10.5 మెట్రిక్ టన్నుల కూరగాయలు మరియు నిత్యావసర సరుకులు సేకరించి గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ హరేంద్ర ప్రసాద్ గారు చేతుల మీదగా పచ్చ జెండా ఊపి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ శాఖ అధికారి షేక్. యాసిన్, ఎస్టేట్ అధికారి జి. ప్రసాద్, టీ. వై. నాయుడు, వ్యాపారులు వి. పరమేశ్వరరావు, కె. ప్రసాద్. పి. సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై స్వచ్ఛ భారత్ మిషన్ పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన భారతదేశ విధానంలో టెక్టోనిక్ మార్పును గుర్తించింది

**విజయవాడ, (పీఐబీ):** ఇటీవలి అధ్యయనం ప్రకారం, 2014లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ్ భారత్ మిషన్, పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన భారతదేశ విధానంలో టెక్టోనిక్ మార్పును గుర్తించింది.

ఈ మిషన్ మోదీ పరిపాలన యొక్క అతిపెద్ద విజయాలలో ఒకటిగా గుర్తుండిపోతుంది. దీని సుదూర ప్రభావాలలో ఆరోగ్య సూచికలలో తరాల మెరుగుదలలు, ముఖ్యంగా శిశు మరియు శిశు మరణాలను తగ్గించడంలో మరియు మహిళలు & బాలికల భద్రత ఉన్నాయి.

35 భారతీయ రాష్ట్రాలు మరియు 640 జిల్లాలను కవర్ చేసే ఒక దశాబ్ద కాలం అధ్యయనం (2011-2020) ఆధారంగా SBM యొక్క కీలక ఫలితాలు మరియు ప్రభావాల విచ్ఛిన్నం ఇక్కడ ఉంది.

స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క ముఖ్య ప్రయోజనాలు

టాయిలెట్ కవరేజీలో నాటకీయ పెరుగుదల:

2003లో, జిల్లాల అంతటా టాయిలెట్ కవరేజీ చాలా తక్కువగా ఉంది, సగటున 40% కంటే తక్కువ కవరేజీ ఉంది (సగటు 46.7%).

ఈ కవరేజ్ 2003 నుండి 2008 వరకు కనిష్ట మెరుగుదలను చూపింది మరియు కొన్ని జిల్లాలు యాక్సెస్‌లో క్షీణతను కూడా చవిచూశాయి.

2014లో SBM ప్రారంభించిన తర్వాత, భారతదేశంలో టాయిలెట్ యాక్సెస్ గణనీయంగా పెరిగింది.

2020 నాటికి 100 మిలియన్ల గృహ మరుగుదొడ్లు నిర్మించారు. ఈ కాలంలో చాలా జిల్లాలు టాయిలెట్ కవరేజీ 60% (సగటు 81.2%) కంటే ఎక్కువగా ఉన్నాయని గొప్పగా చెప్పుకున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారు.

మిషన్ ప్రారంభించిన మొదటి ఐదేళ్లలో బహిరంగ మలవిసర్జన 60% నుంచి 19%కి తగ్గింది. నేడు భారతదేశం బహిరంగ మలవిసర్జన రహితం.

భారతదేశంలో 2003 నుండి 2020 వరకు శిశు మరణాలలో లౌకిక క్షీణత బహిరంగ మలవిసర్జన చాలా కాలంగా అంటువ్యాధులకు ప్రధాన కారణం, ముఖ్యంగా అతిసారం, ఇది పిల్లల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

SBM ఫలితంగా, పెరిగిన టాయిలెట్ యాక్సెస్ మరియు తక్కువ పిల్లల మరణాల రేటు మధ్య బలమైన విలోమ సంబంధాన్ని అధ్యయనం నిర్ధారించింది.

ప్రారంభంలో (2003), మెజారిటీ జిల్లాల్లో శిశు మరణాల రేటు 1000 సజీవ జననాలకు సగటు 48.9తో 60 కంటే ఎక్కువగా ఉంది. అయినప్పటికీ, 2020 నాటికి, చాలా జిల్లాలు జిల్లా సగటు 23.5తో 30 కంటే తక్కువ IMRని సాధించాయి.

SBM కంటే ముందు, IMR సంవత్సరానికి 3% తగ్గుతూ వచ్చింది. SBM తర్వాత, ఈ రేటు సంవత్సరానికి 8-9%కి పెరిగింది, ఇది ప్రచారం యొక్క ప్రభావాన్ని చూపుతుంది.

SBM కింద 30% కంటే ఎక్కువ టాయిలెట్ కవరేజీ ఉన్న జిల్లాల్లో శిశు మరణాల రేటు 5.3 పాయింట్ల తగ్గింపు మరియు అండర్-5 మరణాల రేటులో 6.8 పాయింట్ల తగ్గింపు కనిపించింది.

జిల్లా స్థాయిలో టాయిలెట్ కవరేజీలో ప్రతి 10% పెరుగుదల IMRలో 0.9 పాయింట్ల తగ్గింపు మరియు U5MRలో 1.1 పాయింట్ల తగ్గింపుతో ముడిపడి ఉంటుంది.

మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రతి సంవత్సరం 60,000 నుండి 70,000 శిశు మరణాలను నివారించవచ్చు.

**అదనపు సామాజిక ప్రయోజనాలు**

**మహిళల భద్రత మరియు సాధికారత:**

గృహ మరుగుదొడ్లకు పెరిగిన యాక్సెస్ మహిళల భద్రతను మెరుగుపరిచింది, ఎందుకంటే వారు ఇకపై బహిరంగ మలవిసర్జన కోసం అసురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేదు.

ఇది తల్లి ఆరోగ్యం మరియు విద్యను మెరుగుపరచడానికి దారితీసింది.

ఆర్థిక మరియు జీవన నాణ్యత మెరుగుదలలు

తక్కువ అనారోగ్యాల కారణంగా కుటుంబాలు ఆరోగ్య సంరక్షణ ఖర్చులపై డబ్బు ఆదా చేసుకున్నాయి.

మెరుగైన పారిశుధ్యం సమాజాలకు మెరుగైన జీవన ప్రమాణాలు మరియు ఆరోగ్యకరమైన వాతావరణాలకు దారి తీసింది.

SBM యొక్క సమగ్ర విధానం

SBM యొక్క విజయం దాని బహుముఖ వ్యూహం నుంచి వచ్చింది, వీటిలో ఈ కిందవి కూడా ఉన్నాయి:

సమాచార మరియు విద్యా ప్రచారాలు:

భారీ అవగాహన ప్రచారాలు పారిశుధ్యం మరియు పరిశుభ్రత సందేశాలతో గ్రామీణ గృహాలకు చేరాయి. స్వచ్ఛమైన జీవన విధానాలను స్వీకరించడానికి సంఘాలను ప్రోత్సహిస్తుంది.

సుమారు 37.5 కోట్ల రూపాయల నిధులతో, ఈ ప్రచారాలు 5 సంవత్సరాలలో నెలకు సగటున 50 సందేశాలతో గ్రామీణ భారతీయులకు చేరాయి.

SBM పౌరుల ఎంగేజ్‌మెంట్ మరియు పర్యవేక్షణ కోసం మొబైల్ మరియు వెబ్ అప్లికేషన్‌లను ప్రవేశపెట్టింది.

జాతీయ వార్షిక గ్రామీణ పారిశుధ్య సర్వే పురోగతిని అంచనా వేయడానికి రెండు సంవత్సరాలకి ఓసారి నిర్వహించబడుతుంది. అలాగేబీ వెనుకబడిన ప్రాంతాల కోసం లక్ష్య విధానాలను అందిస్తుంది.

**నిర్మాణ సామర్థ్యం:**

పారిశుద్ధ్య పద్ధతులను మెరుగు పరచడానికి ప్రభుత్వ అధికారులు, ఫ్రంట్‌లైన్ కార్మికులు, వాలంటీర్లు మరియు కమ్యూనిటీలకు సామర్థ్య నిర్మాణం మరియు శిక్షణ కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టింది. గ్రామాల్లోని మహిళలు మరుగుదొడ్లను నిర్మించడంలో నైపుణ్యం కలిగి ఉన్నారు, ఇది ముడి పదార్థాలు మరియు నైపుణ్యం కలిగిన కార్మికులకు డిమాండ్‌ను సృష్టించింది.

**వ్యర్థాల నిర్వహణ:**

SBM సరైన వ్యర్థాల విభజన, సేకరణ మరియు పారవేసే వ్యవస్థలను, శుద్ధి కర్మాగారాలు మరియు రీసైక్లింగ్ కేంద్రాలతో పాటు, పరిశుభ్రతను కాపాడుకోవడంలో మరియు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడటంపై దృష్టి సారించింది.

## ఘనంగా అన్నదానం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం కొత్తగ్రహారం సాయి అన్నపూర్ణ ఎన్ క్లేవ్‌లో వినాయక నవరాత్రుల సందర్భంగా మంగళవారం నాడు ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగింది.

అపార్ట్ మెంట్స్ లోని సభ్యులు పెంటపాటి వేణు నేతృత్వంలో మూడు రోజుల పాటు వినాయక ఉత్సవాలు జరిగాయి. సోమవారం నాడు అనుపు అనంతరం మంగళవారం అన్నదానం జరిగింది.సుమారు 400 పైగా చుట్టుపక్కల ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేసారు.

ఈ కార్యక్రమం శశాంక,అరుణ్,దాక్షాయణ, హరీష,. సుప్రియ, విష్ణు,వాసంతి, వనజాక్షి ఆధ్వర్యంలో జరిగింది.

## దాతల సహకారంతో గోషా హాస్పిటల్ లో భోజనాలు పంపిణీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ విక్టోరియా హాస్పిటల్ లో , దూర ప్రాంతాల నుండి వస్తున్న పేషంట్ల సహాయకులకు దాతల సహకారంతో, శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు భోజనాలను పంపిణీ చేస్తున్నారు. ఈరోజు గోషా ఆసుపత్రిలో వేదుల జ్యోతి గారు పేషంట్ల సహాయకులకు భోజనాలను అందించారు. దాతలు ముందుకు వచ్చి, దూర ప్రాంతాల నుండి వస్తున్న పేషెంట్ల సహాయకులకు ఈ భోజనాలు అందించడానికి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు భానోజీ రావు, పైడి రాజు, మరియు ఉమాదేవి, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ పరిరక్షణకు చర్యలు తీసుకోండి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గతంలో స్టీల్ ప్లాంట్ 120 శాతం రేటింగ్ సమర్థ్యతో ఉత్పత్తి అయింది. ఇప్పుడు ముడి సరుకు ఇవ్వకపోవాడ మూ వలన 50 శాతం స్టీల్ తయారు అవుతుంది. పూర్తి స్థాయిలో ముడి సరుకు ఇస్తూ కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రైవేట్కారణ అపి ప్రభుత్వంగములో ఉంచిలాని సి ఐ టి యు ఆధ్వర్యంలో ర్యాలీ మరియు కలెక్టర్ ఆఫీస్ వద్ద రాష్ట్రరోకో జరిగింది. ఈ కార్యక్రమం లో సి ఐ టి యు ఆర్ టి సి రాష్ట్ర కార్యధర్శి తులసిరము మరియు సి ఐ టి యు జిల్లా కోశాధికారి గోర్లీ వెంకటరమణ (సన్యాసి ) సి ఐ టి యు జిల్లా శ్రామికమహిళా సభ్యులు వి.ఇందిరా గారు పట్టణ పౌర సంక్షేమ సంఘం సభ్యులు బి.సూరిబాబు, సంచాన ఉమామేశ్వర్ రావు, సి ఐ టి యు సభ్యులు బాలరాము, కృష్ణ మరియు గిరిజన సంఘం నాయకులు రాము మరియు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పండు మరియు సీఐటీయూ సభ్యులు పాల్గొన్నారు.

# సువర్ణముఖి రిజర్వాయర్ వద్ద 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకానికి అనుమతి



**విజయనగరం:** సువర్ణముఖి రిజర్వాయర్ వద్ద 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల అనుమతులు లభించాయని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక తవ్వకానికి 11 ఏజెన్సీ లు దరఖాస్తులు సమర్పించాయని అయితే ఈ ఏజెన్సీల సామర్థ్యాన్ని తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కు కలెక్టర్ సూచించారు. వారి వద్ద నున్న మెషినరి, యంత్రాలు, ఇన్ఫ్రా, రోజుకు ఎన్ని క్యూసెక్కులు తవ్వగల సామర్థ్యం ఉన్నదీ తదితర అంశాలను తనిఖీ చేయాలనీ తెలిపారు. వంగర మండలం కొండచాకరపల్లి వద్ద స్టాక్ పాయింట్ పెడితే జిల్లాకు దూరంగా ఉంటుందని, వెళ్ళే రహదారి కూడా సింగల్ కావడం లారీలకు ఇబ్బందికరంగా ఉంటుందని, పర్యవేక్షణ కూడా పక్కాగా ఉండదని, ఇసుక వినియోగదారులకు అసౌకర్యంగా ఉంటుందని భావించి బొబ్బిలి లేదా రామభద్రాపురం లలో స్టాక్ పాయింట్ పెట్టడానికి ప్రభుత్వ స్థలం గుర్తించాలని బొబ్బిలి ఆర్.డి.ఓ కు సూచించారు. ఆ మేరకు జిల్లా స్థాయి కమిటీ లో తీర్మానం చేసారు.

నూతన ఇసుక విధానం లో సాంకేతికత ద్వారా పారదర్శకంగా ఉండేలా ఆన్లైన్ ప్రాసెస్ లోనే జరుగుతుందని, స్టాక్ యార్డ్ లను, రీచ్ లను సమర్ధవంతంగా నిర్వహించి , సరైన గస్తీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆడిట్ సిస్టంను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం ఒక ఐ.టి వ్యవస్థ ను ఏర్పాటు చేయాలనీ, రెండు మొబైల్ ఫోన్లను , ప్రింటర్ ను , సి సి కెమెరా లను తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను స్టాక్ పాయింట్ వద్ద సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

ఈ సమావేశం లో జే సి సేతు మాధవన్ , ఆర్.డి.ఓ లు సూర్యకళ , సాయి శ్రీ , శాంతి, ఉప రవాణా కమీషనర్ మణి కుమార్, మైన్స్ డి డి సూర్య చంద్ర రావు, డి.పి.ఓ శ్రీధర్ రాజ, డి.ఎస్.పి గోవింద రావు, తఃసిల్దార్లు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను గర్భవతి చేసిన పాస్టర్..




గుంటూరు జిల్లా తుళ్లూరు మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్డ పాస్టర్‌ను దోషిగా తేల్చింది కోర్టు. బాలికను గర్భవతి చేసిన పాస్టర్ కు ఇరవై ఏళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు, ఐదో అదనపు జిల్లా జడ్జి తీర్పు వెలువరించారు. ఆరేళ్ల పాటు సాగిన విచారణలో తుది తీర్పు వెలువడింది.

తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామానికి చెందిన ఎన్.కోటేశ్వరరావు (55)చర్చిలో పాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2018లో చర్చికి వచ్చిన 15 ఏళ్ల మైనర్ బాలిక పట్ల పాస్టర్ కోటేశ్వరరావు అసభ్యంగా ప్రవర్తించాడు. అంతేకాదు ఆమెను బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. జరిగిన ఘటనను ఎవరికి చెప్పులేకోలేకపోయిన బాలిక అనారోగ్యానికి గురైంది. దీంతో తల్లిదండ్రులు విజయవాడలోని పాత ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి ఆమె గర్భవతిగా నిర్ధారించారు. బాలికను ఆరా తీయడంతో అసలు విషయం బయటపడింది.

దీంతో తల్లిదండ్రులు పాస్టర్ పై తుళ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐ సీహెచ్.రవిబాబు కేసు దర్యాప్తు చేపట్టి, పాస్టర్‌ను అరెస్ట్ చేశారు. ఆరేళ్ల పాటు సాగిన విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ఐదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శిక్ష విధించారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** క్రీడలతోనే మానసిక ఉల్లాసం పొందవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ ప్రాజెక్ట్ లపై సమీక్షించారు. నక్కపల్లిలో హాకీ మినీ గ్రౌండ్ ఏర్పాటు, పరవాడలో క్రికెట్ గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం, వి. మాడుగలలో 200 మీటర్ల ట్రాక్ నిర్మాణం మరియు వాలీబాల్, బ్యాట్మింటన్ గ్రౌండ్స్ పనులు, చోడవరంలో వాలీబాల్ కోర్టు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అదేవిధంగా రాంబిల్లి హైస్కూల్ నందు ప్లే ఫీల్డ్ డెవలప్మెంట్, అచ్చుతాపురం హైస్కూల్ నందు ప్లే ఫీల్డ్ డెవలప్మెంట్ పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ నోరు అదుపులో పెట్టుకో. - బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ ఒకటో నెంబర్ సైకో అయితే రెండో నెంబర్ సైకోగా కోడిగుడ్డు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యవహరిస్తున్నాడని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమర్నాథ్ ను రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేసినందుకు హెచ్చరించారు. బుడమేరు వాగు గట్లపై ఉన్న మట్టిని 500 కోట్లు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని, కాలువను ఏడు కిలోమీటర్లు ఆక్ర మించుకొని వైసిపి నాయకులు మంత్రులు, శాసనసభ్యులు ఆ స్థలాన్ని ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకున్నారని దానివల్ల విజయవాడ లో వరదలు రావడానికి ముమ్మాటికి వైసిపి ప్రభుత్వ పనితీరే కారణమని, ఈ విషయం విజయవాడ వెళ్తే అక్కడ ప్రజలు మీకు బుద్ధి చెప్తారని, ఎనిమిది రోజులు కావస్తున్న వై సిపీ నాయకులు ఏ ఒక్కరు కూడా నేటికి కూడా బాధితులు పట్ల సానుభూతి గాని, సహాయం గాని,పసిపిల్లలకు చిన్న పాల ప్యాకెట్ ను కూడా అందించలేని అమర్నాథ్ నీకు మాట్లాడే నైతిక హక్కులేదని, గోదావరి నదిలో 60 మంది చనిపోవడానికి, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి, 53 మంది ఇటీవల జరిగిన బుడమేరు వరదలకు 40 మంది కారణమైనందుకు మిమ్మల్ని 2024 ఎన్నికల్లో శిక్షించారని అయినా మీకు బుద్ధి రాలేదన్నారు. ప్రజలను చంపడానికే,హింసించడానికి,అరాచకాలు చేయడానికి,అవినీతి అక్రమాలు దోపిడీ, మీకు నిత్యకృత్యం అయిపోయిందని, గత ఎనిమిది రోజులుగామంత్రివర్గం,శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నిరంతరం బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని, అనేకమంది దాతలు ముందుకు వచ్చి భూరి విరాళాలు ప్రకటించిన విషయాన్ని మీరు జీర్ణించుకోలేకపోతున్నారని, సైకో జగన్ రెడ్డి ప్రకటించిన కోటి రూపాయలు, బొత్స సత్యనారాయణ ప్రకటించిన కోటి రూపాయలు నేటికీ కార్యక్రమం రూపం దాల్చలేదని, ఎంతసేపు అమరావతి ముంచడానికి, చంద్రబాబు నాయుడు ఇల్లు మునిగిపోయిందని ప్రచారం చేయడానికి గత పది సంవత్సరాల నుండి ఇదే నేర్చుకున్నారని, అనకాపల్లి ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపినా ఇంకా తెరపైకి రావడానికి నోటికి వచ్చిన మాట్లాడితే ఇకపై సహించేది లేదని ఖబర్దార్ అమర్నాథ్ నీ అవినీతి అక్రమాలను త్వరలో సీరియల్ గా బయటపెడతామని దాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని నాగ జగదీష్ సవాల్ విసిరారు. పబ్లిసిటీలు చేసుకోవడానికి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రిగా పేరుగాంచారని, తెలుగుదేశం పార్టీ హయాంలో ఏ విపత్తు జరిగిన తక్షణమే ప్రజలను ఆదుకోవడానికి చంద్రబాబు నాయుడు ముందు ఉంటారని,నిరంతర కృషీవలుడు, బాధితులు పట్ల బాధ్యతగా ఉంటారని, వారిని ఏ విధంగా ఆదుకోవాలా అధికారి యంత్రాంగాన్ని పరుగులు తీయించిన విషయంవిజయవాడ ప్రజానీకానికి తెలుసునని, నాడు హుదూహూద్ తుఫాను సమయంలో విశాఖపట్నం అల్లాకల్లోలం అయిపోతే తొమ్మిది రోజుల్లో యధా స్థానానికి తీసుకొచ్చి విశాఖ ప్రజల మన్నల పొందిన విషయం కూడామరిచిపోయావా అమర్నాథ్, విశాఖపట్నం నాలుగు స్థానాల్లో కూడా నేటికీ కూడా మీ పార్టీకి అవకాశం ఇవ్వలేదని, ఆంధ్రప్రదేశ్లో అత్యధిక ఓట్లతో ఓడిపోయిన ఘనత సాధించిన అమర్నాథ్ అవాకులు చావాకులు మాని ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావాలని అమర్నాథ్ కు నాగ జగదీష్ హితువు పలికారు.

## నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

**విజయనగరం:** ఎన్.టి.ఆర్ నైపుణ్యాభివృద్ధి మరియు మహిళా సాధికారత కేంద్రం నందు అర్హులైనటువంటి ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళా యువతులు, గృహిణులు నుండి శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ విమల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతులను తేది.17.09.2024 నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. సూయింగ్ మెషిన్ ఆపరేటర్, బ్యూటీషియన్, మగ్గంవర్కు కోర్సులకు కాలవ్యవధి 2 నెలలు, వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలని, దరఖాస్తు స్వీకరించుటకు ఈనెల 13వ తేదీ ఆఖరు తేదీ యని జిల్లా మేనేజరు, ఎన్టీఆర్ - సి.ఎస్.డి. & ఇ.డబ్ల్యు, విజయనగరం తెలిపారు.

## మామిడాకుల కోసం వ్యక్తిపై కత్తితో దాడి!



యనమల, సెప్టెంబర్ 10: పండగ పూట ఇళ్లంతా శుభ్రంగా కడిగి, తోరణాలు, పూలతో అలంకరించడం మన తెలుగోళ్లకు అలవాటు. అయితే తాజాగా జరిగిన వినాయక చవితి పండగ నాడు తోరణాల కోసం ఓ వ్యక్తి మామిడి చెట్టు ఆకులు కోశాడు. దీంతో చెట్టు యజమని తనను అడగకుండా చెట్టు ఆకులు కోశాడని కత్తితో దాడి చేశాడు. ఈ దారుణ ఘటన కృష్ణా జిల్లా యనమలలో గత శనివారం (సెప్టెంబర్ 7) వినాయక చవితి పండగ నాడు చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..

కృష్ణా జిల్లా యనమలకుదురులో వినాయక చవితి పండగ పూట విషాద ఘటన చోటు చేసుకుంది. శనివారం ఉదయం మిర్యాల అర్జునరావు (61) అనే వ్యక్తి గణేష్ చతుర్థిని పురస్కరించుకుని మామిడి ఆకుల కోసం బంధువుల ఇంటికి వెళ్లాడు. ఆ ఇంట్లో ఎవరినీ అడగకుండా చెట్టు ఆకులు కోశాడు. దీంతో ఆ ఇంటి యజమాని గెడ్డం నాంచారయ్య (36) అనే వ్యక్తి తమ అనుమతి లేకుండా ఇంటిలోని మామిడి ఆకులు ఎలా కోస్తావంటూ అర్జునరావుతో వాగ్వాదానికి దిగాడు. దీంతో మాట మాట పెరిగింది. తీవ్ర కోపోద్రిక్తుడైన నాంచారయ్య వంటగదిలోని కత్తి తీసుకువచ్చి అర్జునరావుపై దాడి చేశాడు. తీవ్ర గాయాల పాలైన అర్జునరావును స్థానికులు ఆసుపత్రికి తరలించారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనాలకు నో పర్మిషన్.**
**వెలసిన ఫ్లెక్సీలు, చుట్టూ ఇనుప కంచెలు**

ప్రతీయేట గణేష్ చతుర్థికి హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు కోలాహలంగా జరుగుతాయి. అయితే ఈ యేడు మాత్రం అనుమతి లేదంటూ అక్కడ ఫ్లెక్సీలు వెలిశాయి. ట్యాంక్‌బండ్ మార్గంలో జీహెచ్ఎంసీ, హైదరాబాద్ పోలీసుల పేరిట ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు సాగర్‌లో విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి లేదంటూ ఫ్లెక్సీలలో పేర్కొన్నారు. పైగా వినాయక విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌లో వేయకుండా ట్యాంక్ బండ్ చుట్టూ ఇనుప కంచెలను కూడా వేశారు. హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనంపై ఈ రోజు హైకోర్టులో విచారణ జరగనుంది. సాగర్‌లో గణేశ్ విగ్రహాలు నిమజ్జనం చేయవద్దని గతంలో హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పును నగర వాసులెవ్వరు పట్టించుకోకుండా ప్రతీయేట భారీ విగ్రహాలను ఇందులో నిమజ్జనం చేస్తూ ఉన్నారు. దీంతో హైకోర్టు ఆదేశాలు అమలు కావట్లేదని లాయర్ వేణుమాదవ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో హైడ్రాను కూడా ప్రతివాదిగా చేర్చారు.

## విజయవాడ ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు లోఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విజయవాడ ముంపు ప్రాంతాల్లో ప్రాంతాల్లో సహాయక చర్యల్లో నిమగ్నమై బాధితులకు, బాధితులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముంపు ప్రాంతంలో పర్యటిస్తున్నారు విజయవాడ చేరుకొని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి బాధితల ఇబ్బందులు తెలుసుకున్నారు. వైద్యం, తాగునీరు ఆహారం,నిత్యావసర సరుకులు తదితరవి అందేలా ఇంటింటికి వెళ్తున్నారు ఆపద సమయంలో బాధితుల పాలిట తండ్రి పాత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిలుస్తున్నారని బాధితులకు ఎమ్మెల్యే వివరించారు. విశాఖలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో అహర్నిశలు కష్టపడినట్లే 75 ఏళ్ల వయసులోనూ విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర వివరించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ ఇతర శాఖ అధికారులు ప్రజల చెంతకు వెళ్లాలని ఆయన ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వరదలు వచ్చినప్పటి నుంచి బాబుగారు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా జోరు వానలో ఉప్పొంగే గడ్డలు వాగులను లెక్క చేయక బాధితులకు అండగా నిలిచారని అన్నారు. రాత్రిపూట బస్సుల్లో పడుకుని తెల్లవారేసరికి బాధితులను పరామర్శించేందుకు వెళ్లి వారికి కావలసినన్నిటిని అందించే చర్యలు చేపట్టారని ఇటువంటి ముఖ్యమంత్రి ని మునుపెన్నడు చూడలేదని ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి గారు ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

## సంవత్సరానికి 60,000-70,000 మంది శిశువుల ప్రాణాలను కాపాడే స్వచ్ఛ భారత్‌పై ఇటీవలి పత్రం నుండి ఆసక్తికరమైన అంతర్దృష్టులు

**విజయవాడ, (పీఐబీ):** ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా మరియు ఒహియో స్టేట్ యూనివర్శిటీ పరిశోధకులు రచించిన మరియు నేచర్ మ్యాగజైన్‌లో ప్రచురితమైన ఒక కొత్త పరిశోధనా పత్రం భారతదేశంలో బహిరంగ మలవిసర్జన నిర్మూలన అనేది ఏటా దాదాపు 60,000-70,000 శిశు మరణాలను నివారించడంలో దోహదపడిందని వెల్లడించింది.

UPA-I హయాంలో పారిశుద్ధ్య ప్రవేశం తగ్గించడం జరిగింది

.. కొన్ని జిల్లాలు పరిశుభ్రమైన మరియు పరిశుభ్రమైన పారిశుద్ధ్యానికి ప్రాప్యతలో కూడా క్షీణించినప్పటికీ UPA -I హయాంలో పారిశుధ్యం కవరేజీలో కనిష్టంగా అభివృద్ధి చెందిందని పత్రం వెల్లడించింది!

ఇది UPA-I హయాంలో సామాజిక వ్యయం పెరిగిందన్న కాంగ్రెస్ వాదనకు వ్యతిరేకంగా ఉంది. వారు చెప్పినదానికి విరుద్ధంగా, మరుగుదొడ్డి యాక్సెస్ వంటి ప్రాథమికమైనది కూడా క్షీణించింది!

మోడీ ప్రభుత్వ హయాంలో, టాయిలెట్ కవరేజీ అనూహ్యంగా పెరగడమే కాకుండా బహిరంగ మలవిసర్జన నిర్మూలించబడింది. పైపుల ద్వారా నీటి సరఫరా కవరేజీ 16% నుండి 78%కి పెరిగింది మరియు 11 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలకు పరిశుభ్రమైన వంట గ్యాస్ కనెక్షన్లు అందించబడ్డాయి మరియు ఇవి మెరుగైన సామాజిక మరియు ఆరోగ్య ఫలితాలకు దారితీశాయి.

IMR SBM తర్వాత వేగంగా మూడుసార్లు తగ్గించబడింది

2000-2015తో పోలిస్తే 2015 మరియు 2020 మధ్య కాలంలో IMR మూడు రెట్లు అధిక వేగంతో క్షీణించిందని పత్రం అదనంగా వెల్లడించింది. శిశు మరణాల రేటును తగ్గించడంలో స్వచ్ఛ్ భారత్ మిషన్ చూపిన గణనీయమైన ప్రభావాన్ని ఇది చూపిస్తుంది.

IMR 2000 మరియు 2015 మధ్య కేవలం 3% వార్షిక క్షీణతను ప్రదర్శించగా, SBM తర్వాతి కాలంలో IMR తగ్గింపు రేటు SBMకి ముందు తగ్గింపు రేటు కంటే 8-9% ఎక్కువగా ఉంది. ఇంకా, సరాసరి IMR పోస్ట్ 2015 - 2000 మరియు 2015 మధ్య IMRతో పోలిస్తే 10% తక్కువగా ఉంది.

IMR 2014లో 39 నుండి 2020లో 28కి తగ్గడమే కాకుండా, పట్టణ మరియు గ్రామీణ IMR మధ్య అంతరం కూడా 12 పాయింట్లకు తగ్గింది.

**ప్రభావాలను తిప్పికొట్టండి**

జిల్లాల్లో మరుగుదొడ్ల అధిక కవరేజీని అందించడం వల్ల సంస్థాగత ప్రసవం, ప్రసూతి ఆరోగ్యం మరియు ప్రసవానంతర సంరక్షణలో మెరుగుదల వంటి మెరుగైన ఆరోగ్య ఫలితాలకు దారితీసిందని కూడా పత్రం వెల్లడించింది.

మరుగుదొడ్ల యొక్క అధిక కవరేజీ వలన ఎక్కువ మంది మహిళలు మరియు పిల్లలు POSHAN అభియాన్ మరియు PM మాతృ వందన యోజన వంటి పోషకాహార సేవలను పొందేందుకు దారితీసింది.

పైపుల ద్వారా నీటి సరఫరా కవరేజీ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని పేపర్ వెల్లడించింది.

అందువల్ల, జల్ జీవన్ మిషన్ అమలు తర్వాత స్వచ్ఛ భారత్ యొక్క సానుకూల ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయని వివరించవచ్చు, ఇందులో దాదాపు 12 కోట్ల గ్రామీణ గృహాలకు పైప్డ్ డ్రింకింగ్ వాటర్ అందించబడింది. గ్రామీణ పైపు నీటి సరఫరా కవరేజీని 5 సంవత్సరాలలో 16% నుండి 78% కంటే ఎక్కువకు తీసుకువెళ్లారు!

# స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైండ్‌గేమ్ ఆపాలి

## అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల రాస్తారోకో హెచ్చరిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర బిజెపి, రాష్ట్ర టిడిపి ప్రభుత్వాలు చాపకిందనీరులా నిర్వీర్యం చేయడం తగదని, మైండ్‌గేమ్ ఆపాలని అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకోసం రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 10న రాస్తారోకోలు చేయాలని జెఎసి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం విశాఖలో స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ పోరాటకమిటి జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నుండి ఆశీలమెట్ట మీదుగా లలితజ్యూయలర్ జంక్షన్‌లో రాస్తారోకో చేపట్టారు. విశాఖ ఉక్కుతెలుగోడు హక్కు, ఎవడ్రా అమ్మేది ఎవడ్రా కొనేది, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని నినాదాలతో హోరెత్తింది. రోడ్డుపై కార్యకర్తలు బైటాయించడంతో బస్సులు, ఇతర వాహనాలు పెద్దఎత్తిన ఆగి ట్రాఫిక్ బంద్ అయ్యింది. టూటౌన్ సిఐ సారధ్యంలో ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది జోక్యం చేసుకొని కార్మిక సంఘాల నాయకులను ప్రక్కకు లాగడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పట్టుదలగా రాస్తారోకో చేసారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సిచ్.అచ్యుతరావు, ఐ.ఎన్.టి.యు.సి జాతీయ నాయకులు బి.నాగభూషణం, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు జూన్11న వచ్చిన కేంద్ర మంత్రి ప్లాంట్‌ను ప్రైవేట్ చేయబోమని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చి నేడు బ్లాస్ట్ ఫర్నీస్‌లు రెండు నిలుపుదల చేయడం తగదన్నారు. సొంతగనులు సమకూర్చకపోగా గంగవరపోరం నుండి రావాల్సిన బొగ్గును సైతం నిలుపుదల చేయడం సిగ్గుచేటన్నారు. నేటికీ స్టీల్ ఆధారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో విలీనం చేయలేదు. కనీసం ఎన్.ఎం.డి.సి నుండి ఖనిజం కూడా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల నుండి అప్పులు తీసుకోవడానికి గ్యారంటీ ఇవ్వకపోవడం నేడు ప్లాంట్‌ను కృంగతీస్తున్నాయి. ప్రధానమంత్రిని విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై రాష్ట్ర బిజెపి అధ్యక్షరాలు పురంధేశ్వరి కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ మంత్రి కుమార్ స్వామిని, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిశారు. కానీ ఫలితం శూన్యం. గత రెండునెలల్లో విశాఖ స్టీల్ పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు చెల్లించడం లేదు. స్టీల్‌ప్లాంట్ ఇప్పటివరకు ఒక్కశాతం కూడా ప్రైవేట్‌పరం కాకుండా పోరాటంతో అడ్డుకున్నామని భవిష్యత్‌లో కూడా మోడీ, చంద్రబాబుల మెడల వంచైనా దీనిని కాపాడుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పి.మణి, రెహ్మాన్, పి.వెంకటరెడ్డి, గణేష్‌పాండా, ఎం.సుబ్బారావు, దేవా, అప్పలరాజు, శేఖర్, మౌళి, నరేంద్రకుమార్, పి.ఇందిరా, ఓ.అప్పారావు, పి.లక్ష్మి, వామనమూర్తి, తిరుపతిరావు, నూకరాజు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎపిబిజెఎ, ఉపకార్ చార్టిబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సత్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశాన్ని, సమాజాన్ని సక్రమంగా తీర్చిదిద్దటంలో ఫోర్త్ ఎస్టేట్ పాత్ర అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు అన్నారు. మంగళవారం విశాఖ పౌరగ్రంధాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ , ఉపకార్ చార్టిబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విశేష సేవలు అందిస్తున్న జర్నలిస్టులను , వీడియో జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ ప్రజలకు నిర్భయంగా నిజాలు తెలియ చేసే మీడియా అంటే ఎంతగానో అభిమానిస్తానన్నారు. జర్నలిస్టులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని తెలిపారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న కంచర్ల సినిమా విడుదల రోజున జర్నలిస్టుల సంక్షేమానికి పదిలక్షల రూపాయలు అందచేస్తానని జర్నలిస్టుల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఎయిర్పోర్ట్ సలహాసంఘం సభ్యుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా నిలిచే కంచర్ల చేపడుతున్న సేవా కార్యక్రమాలకు మీడియా విస్తృతంగా ప్రాచుర్యం కల్పించాలని కోరారు. దాదాపు మూడు దశాబ్దాలుగా మీడియాలో సేవలందిస్తున్న తాను జర్నలిస్టులకు పలు విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటుందన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పీ నారాయణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని త్వరలో సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి ని కలిసి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరనున్నట్లు తెలిపారు. అనంతరం విశాఖ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విశేష సేవలు అందిస్తున్న రామకృష్ణ రావు (ఏబిఎన్ స్టాఫ్ రిపోర్టర్ ), అక్కెన నరేష్ (సాక్షి క్రైమ్ రిపోర్టర్ ) జార్జ్ (10టివి బ్యూరో చీఫ్ ) అప్పల రాజు (ప్రైమ్ టీవీ బ్యూరో చీఫ్ ), గజం విజయ్ (యాక్ట్ న్యూస్ బ్యూరో చీఫ్ ) ఎమ్మెస్సార్ ప్రసాద్ జిపిటిఎల్ బ్యూరో చీఫ్) కిలాపర్తి పీటర్ ప్రదీప్ (స్వతంత్ర టీవీ రీజినల్ కో ఆర్డినేటర్ ) ఎస్.భాస్కర్ శంకర రావు ( టీవీ 9 కెమెరా మెన్ ) సురేష్ (ఎన్టీవీ కెమెరా మెన్ ) కేవీ అప్పారావు (టీవీ 5 సీనియర్ కెమెరా మెన్ ) సారిక అప్పల స్వామి( ఐ న్యూస్) సిరికి నూకనాయుడు ( సిటీ కేబుల్ న్యూస్ వీడియో జర్నలిస్ట్ ) జర్నలిస్టులను , వీడియో జర్నలిస్టులను ముఖ్య అతిథి కంచర్ల అచ్యుత రావు, గంట్ల శ్రీనుబాబు, నారాయణ పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు. అనంతరం అతిథులను బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈరోతి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కింతాడ మదన్ లు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపిబిజెఎ ప్రతినిధులు నాయుడు, నర్సింగరావు, సురేష్, శేషు మళ్ళ దేవత్రినాథ్, దిలీప్, డి రవి కుమార్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ అనధికార ప్రహరీ గోడ నిర్మాణం తొలగింపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ రైన్ ఫోర్స్ మెంట్ కాంక్రీట్ తో నిర్మించిన అనధికార ప్రహరీ గోడ నిర్మాణాన్ని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 4న తొలగించడమైనదని మంగళవారం జోన్-1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ డి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-1 పరిధిలోగల ఎస్.ఓ.ఎస్ విలేజ్ జంక్షన్, స్మశాన వాటిక వద్ద బీచ్ ను ఆనుకొని అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ అనధికారికంగా నిర్మించిన ప్రహరీ గోడను జీవీఎంసీ అధికారులు తొలగించారు.

సి ఆర్ జెడ్ పరిధిలో ఏపీ సి.జెడ్.ఎమ్.ఎ అనుమతి లేకుండా అనధికార ఆర్.సి.సి ప్రహరీ గోడను బీచ్ ను ఆనుకొని అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ నిర్మించిందని, ఆ నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం సెప్టెంబర్ 4వ తేదీనే తొలగించి హైకోర్టుకు నివేదిస్తున్నామన్నారు. తదుపరి హైకోర్టులో విచారణ అనంతరం హైకోర్టు తీర్పు ప్రకారము కమిషనర్ వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ సిటీ ప్లానర్ తెలిపారు.

# వాడ్రపల్లి రైతంగానికి మేమున్నాం ధైర్యంగా ఉండండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాలు ముంపుకు గురైన నేపథ్యంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ గారు జిల్లాలో పలు ప్రాంతాలను అధికారులు తో కలసి పరిశీలించారు. ముందుగా శంఖవరం గ్రామం దగ్గరలో ఉన్న బొజ్జనకొండ పరిసర ప్రాంతాలలో నీట మునిగిన పంట పొలాలను స్థానిక ఏలేరు కాలువను పరిశీలించి రైతాంగానికి ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే సొంత నిధులతో ఎక్స్కెయిటర్ ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.గత ఐదు ఏళ్లలో రైతంగాన్ని పట్టించుకోలేదని కాలువల పుడికతీతలు గురించి ఆలోచించలేదు అని గత ప్రభుత్వ విధానాలు మీద మండిపడ్డారు. అనంతరం యల మంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ గారితో కలసి మునగపాక పరిసర ప్రాంతాలలో వడ్రపల్లి గ్రామ ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పంట పొలాల గురించి గ్రామస్థుల నుంచి వివరాలు అడిగి సేకరించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.రైతంగానికి అన్నీ విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుంది అని భరోసా కలిపించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు తో మాట్లాడుతూ భారీ వర్షం కురవడం వల్ల ఈ ప్రాంతమంతా అతలాకుతలమైందన్నారు. కొన్ని చోట్ల చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయని, రోడ్లు దెబ్బతిన్నాయని, విద్యుత్ అంతరాయం కలిగిందని, పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించారు. జిల్లాలోని నీటి ప్రాజెక్ట్ లు అన్నినిండుకుండలా మరాయున్నారు. అదేవిధంగా అసాధారణ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని అధికారా యంత్రాంగాన్ని వివరాలు తెలియజేయాలని ఆదేశించినట్లు తెలిపారు.అదే విధంగా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు వీలైనంత సహాయం అందిచాలన్నారు.భారీ వర్షాలు వరదల వల్ల జిల్లా వ్యాప్తంగా కొంత మేరకు నష్టం జరిగిందన్నారు.ప్రభుత్వం అన్నీ విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పర్యటన లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వర రావు మరియు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# కొండవాలు ప్రాంత ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలి - ఎం ఎల్ ఏ గంటా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల కురిసిన భారీవర్షాల కారణం గా కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని భీమిలి శాశన సభ్యులు గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. తగరపువలస సత్యనారాయణ మెట్ట కొండవాలు ప్రాంతాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఇటీవల కురుసిన వర్షాలకు కొండవాలు ప్రాంతం లో నివసిస్తున్న 20ఇళ్ల వారిని ముందస్తు జాగ్రత్త కోసం వేరే చోటికి తరలించమన్నారు. కొండవాలు ప్రాంతం లో గల నీటి ట్యాంక్ కు పైప్ లైన్ లు అమర్చి త్వరలోనే ప్రజలకు తాగు నీటిని అందిస్తామని ఆయన స్పష్టం చేసారు.పారిశుధ్యం ను మెరుగుపరచాలని ఆయన జోనల్ అధికారులను ఆదేశించారు. రైతు బజారును వినియోగం లోకి తీసుకు రావాలి : నూతనం గా నిర్మించిన చిట్టివలస రైతు బజారును త్వరగా వినియోగలోకి వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని ఆయన మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు78 లక్షల రూపాయిల వ్యయం తో నిర్మించిన రైతుబజారు లో గల 36 స్టాల్స్ కు గాను 27 రైతులకు మిగిలినవి స్వయం సహాయక గ్రూపులకు, సూపర్ బజార్ కు వినియోగించనున్నామని ఆయన అన్నారు.

**భీమిలి సముద్ర తీరాన్ని పరశీలించిన ఎం ఎల్ ఏ** : కోతకు గురైన భీమిలి సాగర తీరాన్ని ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు మంగళవారం పరశీలించి కోతనివారణకుజీవీఎంసీ అధికారులుచర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమం లో 2 వ డివిజన్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ, గాడు అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఇతర నాయకులు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188